## అధ్యాయము 19

# "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము"

లేవీయకాండము 19లో, యెహోవా తన ప్రజలకు ఆయన వలె "పరిశుద్ధముగా" ఉండుటకు వారేమి చేయాలో బోధించుటకు ఆయన కొనసాగించాడు (19:2). వారికి, "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను" అని చెప్పబడినది (19:18). అందువలన, యెహోవా యొక్క దృష్టి లైంగిక సంబంధాల నుండి సంఘీక సంబంధాల వైపునకు తిరిగినది. పరిశుద్ధముగా ఉండుట చేత దేవునిని సంతోషపరచుటకు, ఇశ్రాయేలీయులు ఇతరులను బాగుగా చూడాలి.

యెహోవా ఆచారాలతో చేయవలసిన నియమములు మరియు విగ్రహారాధన నిర్మూలనతో కలిపి, ఇతర విషయాలతో కూడ వ్యవహరించాడు. నిజానికి, వ్యాఖ్యాతలు ఈ చట్టమును "వివిధములైన ఆజ్ఞలు" లేక "ఇతర నియమములు"గా కొన్నిసార్లు కలిగియున్నట్లు అనేకమైన అంశాలు ప్రస్తావించబడినవి.

అయితే, ఈ "ఇతర నియమాలు" అన్నియు ఒక భర్తీచేయు నేపథ్యంనకు సంబంధించుటకు అవకాశముండవచ్చు: "నిన్నువలె నీ పొరుగువాని ప్రేమించుము." ఒక వ్యక్తి దేవునిని ప్రేమించి ఆయనకు లోబడినప్పుడు, అతడు ఒక మంచి వ్యక్తి మరియు ఒక మంచి పొరుగువాడు. ఒకవేళ ఈ ప్రకటన మంజూరు చేయబడితే, అప్పుడు నియామాలు ఒకని యొక్క పొరుగువానిని ప్రేమించుట, లేక ఇతరులకు మంచి చేయుట అనే ఆలోచనకు జతచేయబడవచ్చు.

### పరిచయం: ఆజ్ఞలు ఇచ్చువాడు (19:1, 2)

**[1]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో ఇట్లుచెప్పుము. [2]మీరు పరిశుద్ధులైయుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను.**

ఈ వాక్య భాగములో ఆజ్ఞలు ఎక్కడినుండి ఉద్భవించాయి అనేది ప్రకటించుట ద్వారా, పూర్వపు భాగాల సందర్భాలలో వలె, అధ్యాయము ప్రారంభించబడుతుంది.

**వచనములు 1, 2.** ఈ ఆజ్ఞలు ఏదో తూర్పు సంప్రదాయము నుండి రాలేదు అవి పురాతన కాలములో ఇశ్రాయేలీయుల యొక్క పూర్వీకుల చేత; లేక ఈ మధ్యనే

రబ్బీలు లేక సరిచేసి వ్రాయువారి చేత దత్తత చేసికొని స్వీకరించబడినవి. లేకపోతే, అవి **ఇశ్రాయేలు** యొక్క ప్రజలకు వాటిని అందించుటకు బాధ్యత కలిగిన **మోషేతో యెహోవా మాటలాడినప్పుడు** ఇవ్వబడినవి.

ఈ సమయములో ఇశ్రాయేలునకు దేవుని యొక్క వర్తమానము ఆయన ప్రజల కొరకు ఆయన ఉద్దేశము యొక్క పునఃప్రకటనతో ఆరంభమైనది: ఆయన **పరిశుద్ధుడైనట్లు** వారును **పరిశుద్ధులుగా ఉండవలెనని** ఆయన కోరాడు (11:44, 45 చూడుము). అందువలన, అనుసరింపబడు ఆజ్ఞలు **దేవుడు** ఇశ్రాయేలీయులను వారి పిలుపునకు తగినట్లుగా మారుటకు సహాయపడుటకు రూపొందించబడినవి. దేవుడు తనసుతాను ఈ న్యాయ పదార్థ శరీరమునకు “పరిశుద్ధునిగా” వర్ణించుట చేత ఆయన పరిచయమును ముగించాడు. దేవుడు పరిశుద్ధత కొరకు ఉద్దేశము మరియు పరిశుద్ధత యొక్క ఒక రూపము రెండు అయివున్నాడు.

ఈ అధ్యాయము మూడు భాగాలుగా విభాగించబడవచ్చు: ఆజ్ఞలన్నిటిని పాటించుట (19:3-10), తోటి పొరుగువానిని ప్రేమించుట (19:11-18), మరియు దేశము యొక్క విలక్షణమును నిర్వహించడం (19:19-37).[1]

## ఆజ్ఞలన్నిటిని పాటించుట (19:3-10)

**3మీలో ప్రతివాడు తన తల్లికి తన తండ్రికి భయపడవలెను. నేను నియమించిన విశ్రాంతిదినములను ఆచరింపవలెను; నేను మీ దేవుడనైన యెహోవాను. 4మీరు వ్యర్థమైన దేవతలతట్టు తిరుగకూడదు. మీరు పోతవిగ్రహములను చేసికొనకూడదు. నేను మీ దేవుడనైన యెహోవాను 5మీరు యెహోవాకు సమాధానబలి అర్పించునప్పుడు అది అంగీకరింపబడునట్లుగా అర్పింపవలెను. 6మీరు బలినర్పించునాడైనను మరునాడైనను దాని తినవలెను. మూడవ నాటివరకు మిగిలియున్న దానిని అగ్నితో కాల్చివేయ వలెను. 7మూడవనాడు దానిలో కొంచె మైనను తినినయెడల అది హేయమగును; అది అంగీకరింపబడదు. 8దానిని తినువాడు తన దోషశిక్షను భరించును. వాడు యెహోవాకు పరిశుద్ధమైన దానిని అపవిత్రపరచెను. వాడు ప్రజలలోనుండి కొట్టివేయబడును. 9మీరు మీ భూమి పంటను కోయునప్పుడు నీ పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు; నీ కోతలో పరిగెను ఏరుకొనకూడదు; నీ ఫలవృక్షముల తోట పరిగెను కూర్చుకొనకూడదు; 10నీ ఫలవృక్షముల తోటలో రాలిన పండ్లను ఏరుకొనకూడదు, బీదలకును పరదేశులకును వాటిని విడిచిపెట్టవలెను.**

మొదటి గుంపు యొక్క నియమములు అనేక అంశాలతో వ్యవహరించుచున్నప్పటికీ, దేవుడు ఇచ్చిన అన్ని ఆజ్ఞలకు లోబడుట యొక్క అవసరతను అది ఉద్ఘాటించుచున్నది. ప్రతి ఇశ్రాయేలీయుడు, దేవునితో అతని సంబంధముతో చేయవలసినదైనా లేక ఇతర ప్రజలతో అతని సంబంధములు గూర్చియైన అతడు దేవుని యొక్క అన్ని ఆజ్ఞలకు లోబడాలి.

**వచనము 3.** దేవుడు తన ఈ కట్టడల ప్రదర్శనను రెండు ప్రాముఖ్యమైన ఆజ్ఞలతో ప్రారంభించాడు. ఒకడు **తన తల్లికి తన తండ్రికి భయపడవలెను** అనేదానికి అవసరత

మరియు **విశ్రాంతిదినమును** పరిశుద్ధముగా **ఆచరించు** (యెహోవా యొక్క) అవసరత అనేవి పది ఆజ్ఞలలో రెండు (నిర్గమ. 20:8, 12; ద్వితీ. 5:12, 16). అవి ఒంటరి కాదు; ఈ అధ్యాయములో దాదాపు అన్ని పది ఆజ్ఞలు పునరావృతమైనవి. దేవుని పరిశుద్ధ ప్రజలుగా ఉండుటకు, ఇశ్రాయేలీయులు, ఆయన ఇశ్రాయేలుతో చేసిన నిబంధన యొక్క ప్రాథమిక నిబంధనలు అనుసరిస్తూ, విధేయత గల ప్రజలుగా ఉండాలి (నిర్గమ. 19; 20 చూడుము). దేవుని యొక్క ఆజ్ఞ వెనుక ఉన్న అధికారము **నేను మీ దేవుడైన యెహోవాను** మరియు "నేను యెహోవాను" అను ప్రకటనల చేత అధ్యాయమంతటి యందు ఉద్ఘాటింపబడినది (19:3, 4, 10, 12, 14, 16, 18, 25, 28, 30, 31, 32, 34, 36, 37).

**వచనము 4.** పది ఆజ్ఞల యొక్క మరి రెండు ఆజ్ఞలు ఇక్కడ పునరావృతమైనవి: **మీరు వ్యర్థమైన దేవతలతట్టు తిరుగకూడదు** అనేది "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" అనేదానికి సమానము (నిర్గమ. 20:3), మరియు **మీరు పోతవిగ్రహములను చేసికొనకూడదు** అనేది "విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు" అనేదానికి సమానము (నిర్గమ. 20:4; లేవీ. 26:1 చూడుము). మోషే ధర్మశాస్త్రమునకు ఇవి చాల ప్రాథమిక అవసరతలు; ఇశ్రాయేలు దేవునిని మాత్రమే పూజిస్తే తప్ప, ఆ దేశము దేవుని యొక్క నిబంధన జనాంగముగా లెక్కించబడదు. నిజానికి, ఇశ్రాయేలీయులు నిరంతరము ఇతర దేవతల తట్టు తిరుగుటకు శోధించబడ్డారు; మరియు వారు అలా చేసినప్పుడు, దేవుడు వారిని తప్పకుండా శిక్షించాడు.

**వచనములు 5-8.** 19:5లో, అంశము అమాంతము మారుచున్నట్లు కనబడుతుంది, అది **సమాధాన బలిని** గూర్చి యెహోవా యొక్క సూచనలు కలిగియున్నది. ఈ వాక్య భాగములో, ముందుగా ఇవ్వబడిన నియమాలను పునరావృతం చేయుచు, ఆజ్ఞ కనుగొనబడినది (3:1; 7:15-18), అది సమాధాన బలిని అర్పించువాడు **తినవలసిన** భాగము గూర్చిన నియమాలకు సంబంధించినది. **అంగీకరింపబడుటకు**, అర్పణ **బలినర్పించునాడైనను** లేక **మరునాడైనను** తినవలెను. **మూడవ నాటివరకు** ఒకవేళ మిగిలిన మాంసము విడువబడితే, అది **అగ్నితో కాల్చివేయవలెను** (19:6). **మూడవనాడు** దానిలో కొంచెమైనను తినినయెడల అది **హేయమగును** (19:7). ఈ ఆజ్ఞను అతిక్రమించు ఏ వ్యక్తియైన, **పరిశుద్ధమైనది** అగౌరపరచుచున్నట్లయితే, **వాడు ప్రజలలోనుండి కొట్టివేయబడును** (19:8).

ఈ ధర్మశాస్త్రము ఎందుకు అవసరము? బహుశా, ఇశ్రాయేలీయులలో కొంతమంది పూర్వము ఇవ్వబడిన సూచనలు నిర్లక్ష్యంచేయు ఒక ధోరణి ముందుగా చూపించారు. కొంత మాంసము ఉంచుకొని రెండవనాడు తరువాత దానిని తినడం దేవుని ధర్మశాస్త్రము మరియు ఆయనలో ఒక నమ్మక లోపము కొరకు ఏహ్యాభావం చూపించినది. అది, "దేవుడు నా కొరకు మూడవనాడు దయచేయునని నేను నమ్మలేను, గనుక నేను ఆయన ఆజ్ఞను పట్టించుకొనకుండా నాకొరకు నేను ఆహారము కూర్చుకొంటాను" అని చెప్పుచున్నట్లుగా ఉన్నది.

దానికితోడు, ఈ ఆజ్ఞ "నీ పొరుగువాని ప్రేమించుము" అనే ఆజ్ఞకు సంబంధించినదిగా ఉండే అవకాశము ఉన్నది. దేవుని యొక్క ప్రజలకు ఇది

సమాధాన బలి అర్పించు అవసరతను జ్ఞప్తికి తెచ్చినది. ఈ అర్పణలలో, దేవుడు ఘనపరచబడి ఆయన యాజకులు పోషింపబడ్డారు; దానికి మించి, బలి అర్పించువాని యొక్క కుటుంబము స్నేహితులు బలి చేత అవకాశం కుదిరిన సహవాస విందులో పాలుపంచుకొనుటకు అర్హత కలిగియున్నారు. అందువలన, ఈ ఆజ్ఞ ఒకరి యొక్క ఆహారమును వారితో పంచుకొనుట చేత ప్రేమను చూపించుటకు ఒక అవకాశము ఇస్తుంది.

**వచనములు 9, 10.** ఈ వచనములు ఇశ్రాయేలు రైతులు వారి పంటను కోయునప్పుడు బీదలకు ఆహారము విడిచిపెట్టు విధానములో కోయాలి అనే అవసరతను చెప్పుచున్నవి. అతడు తన పంటను కోయునప్పుడు, అతడు **పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు**, కోయువారు వారి పనిని ముగించిన తరువాత మిగిలినది **ఏరుకొనకూడదు** (23:22 చూడము). ఇంకా, **ఫలవృక్షముల తోటలో రాలిన పండ్లను ఏరుకొనకూడదు** - అనగా తోట గుండా వెళ్లి కోయువారు వారి పనిని ముగించిన తరువాత మిగిలిన ద్రాక్షలను కూర్చుకొనుట. ఈ పరిమితి ద్రాక్షలు ఇంకా తీగపైనున్నను లేక నేలపై **రాలినను** వర్తిస్తుంది. పొలము మరియు తోట యొక్క పరిగెలు **బీదలకు పరదేశులకును** విడిచిపెట్టబడాలి.[2] "బీదలు" పేదలుగా ఉన్న ఎవరికైనా సూచించబడినది. "పరదేశులు" అనగా దేవుని ప్రజల మధ్య నివసించు ఇశ్రాయేలీయుడు కానివాడు. George A. F. Knight, "నీవు కేవలం ప్రస్తావించబడిన ఆ రెండు ఆలోచించదగిన దయగల క్రియలను మాత్రమే చేయమని వాక్య భాగము యొక్క అర్థము కాదు. దాని అర్థము ఈ రెండు ప్రత్యేక క్రియలు నీవు ఎల్లప్పుడు జీవితమూ యొక్క అన్ని సందర్భాలలోను చేయుచుండ వలసిన విశిష్టమైన క్రియలు" అని చెప్పాడు.[3]

ఒక రైతుకు గాని లేక ఒక వ్యాపారవేత్తకుగాని, ఈ ఆజ్ఞ వింతగా కనబడుతుంది. వ్యవసాయములో లేక వ్యాపారంలో, అతడు పెట్టుబడి పెట్టిన దానినుండి ఎంత ఎక్కువ అయితే అంత ఎక్కువ త్వరిత రాబడి సంపాదించుకొనుటను నేర్చుకొంటాడు. ఒకవేళ ఒక రైతు ఎకరానికి అదనపు బుషెల్లు కూర్చగలిగితే, అతడు ఆ అవకాశమును చేపడతాడు. అయితే, ఈ ఆజ్ఞలో, యెహోవా రైతుకు అతడు చేయగలిగిన దానికన్నా తక్కువ పంటను కోయమని మిగిలినది బీదలకు విడిచిపెట్టాలని సూచించాడు. ఎవరైనా అలాంటి ఒక విషయం ఎందుకు చేయాలి? 19 అధ్యాయములో రెండు కారణాలు ఇవ్వబడినవి: (1) దేవుడైన యెహోవా (మరియు ఆయన ప్రజలు ఆయనను ప్రేమించి ఆయనకు లోబడాలి), మరియు (2) వారు వారి పొరుగువానిని వారివలె ప్రేమించాలి. ఇశ్రాయేలీయులు బీదలను సంరక్షించుటకు వారు శ్రేష్ఠమైనది చేయాలి.

## తోటి పొరుగువానిని ప్రేమించుట (19:11-18)

**11నేను మీ దేవుడనైన యెహోవాను. మీరు దొంగిలింపకూడదు, బొంకకూడదు,**
**ఒకనితో ఒకడు అబద్ధమాడకూడదు; 12నా నామమునుబట్టి అబద్ధప్రమాణము**
**చేయకూడదు; నీ దేవుని నామమును అపవిత్రపరచ కూడదు; నేను యెహోవాను. 13నీ**

**పొరుగువాని హింసింప కూడదు, వాని దోచుకొనకూడదు, కూలి వాని కూలి మరునాటి వరకు నీయొద్ద ఉంచుకొనకూడదు; [14]చెవిటివాని తిట్ట కూడదు, గ్రుడ్డివానియెదుట అడ్డముపేయకూడదు; నీ దేవునికి భయపడవలెను, నేను యెహోవాను. [15]అన్యాయపు తీర్పు తీర్చకూడదు, బీదవాడని పక్ష పాతము చేయకూడదు, గొప్పవాడని అభిమానము చూపకూడదు; న్యాయమునుబట్టి నీ పొరుగువానికి తీర్పు తీర్చవలెను. [16]నీ ప్రజలలో కొండెములాడుచు ఇంటింటికి తిరుగకూడదు, నీ సహోదరునికి ప్రాణ హానిచేయ చూడకూడదు, నేను యెహోవాను. [17]నీ హృదయములో నీ సహోదరుని మీద పగపట్టకూడదు, నీ పొరుగువాని పాపము నీ మీదికి రాకుండునట్లు నీవు తప్పక వానిని గద్దింపవలెను. [18]కీడుకు ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజలమీద కోపముంచు కొనక నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను; నేను యెహోవాను.**

19 అధ్యాయములో నున్న చట్టము యొక్క రెండవ విభాగములో, యెహోవా ఇతర మానవులతో ఒకరి యొక్క సంబంధము గూర్చి చేయవలసిన ఆజ్ఞలపై కేంద్రీకరించాడు.

**వచనము 11.** సీనాయి పర్వతముపై ఆయన ఇచ్చిన పది ఆజ్ఞల వైపునకు యెహోవా యొక్క దృష్టి మరల మళ్లినది. మొదట, ఆయన ప్రజలకు వారు **దొంగిలింపకూడదు ఒకనితో ఒకడు అబద్ధమాడకూడదు** అని గుర్తుచేశాడు. ఇవి ఎనిమిది తొమ్మిది ఆజ్ఞల యొక్క పునఃప్రకటనలు: "దొంగిలకూడదు" "నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు" (నిర్గమ. 20:15, 16). ఈ నిబంధనలు ఇతరులను ప్రేమించుట కొరకు ప్రతికూల ("కాదు") మార్గదర్శకాలు ఉద్ఘాటిస్తాయి. ఒకవేళ ఒకరు అతని పొరుగువానిని ప్రేమిస్తే, అతడు చేయనివి కొన్ని విషయాలు ఉంటాయి: అతడు ప్రేమించే వారినుండి అతడు దొంగిలడు లేక అబద్ధమాడడు.

**వచనము 12.** అప్పుడు **యెహోవా** మరియొక పది ఆజ్ఞల యొక్క మరియొక ఆజ్ఞ, [ఆయన] **నామమునుబట్టి అబద్ధప్రమాణము చేయడం** ఇశ్రాయేలీయులు నిషేధించాలని సమర్థించాడు. ఈ పరిమితి మూడవ ఆజ్ఞకు సంబంధించినది: "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు" (నిర్గమ. 20:7). ఈ శాసనము చట్ట విరోధులకు శాపముగా మారగా, అది ప్రాథమికంగా దేవుని యొక్క ప్రజలు యెహోవా నామమున అబద్ధ ప్రమాణము చేయుకుండా ఉండుటకు ఉద్దేశింపబడింది.[4] అబద్ధమాడుటకు దేవుని నామమును వాడుట **దేవుని నానమును అపవిత్రపరచుట**. ఇది ఇశ్రాయేలులో ఒక గొప్ప పాపముగా ఉంటూఉండేది, ఎందుకనగా ఆ ఆజ్ఞ దేవుని చేత ఇవ్వబడినది. ఈ ఆజ్ఞను లోబడుట ప్రేమను ప్రదర్శించినది: ఒక వ్యక్తి ప్రేమించు ఒకనిని ఉద్దేశపూర్వకముగా అతనికి ఒక అబద్ధ ప్రమాణము చేయుట చేత తప్పుదోవ పట్టించడు.

**వచనము 13.** దేవుడు ఆయన ప్రజలకు వారు **పొరుగువాని హింసింప కూడదు, వాని దోచుకొనకూడదు, కూలి వాని కూలి మరునాటి వరకు నీయొద్ద ఉంచుకొనకూడదు** అని చెప్పాడు. పది ఆజ్ఞలలో ఒకటి దొంగిలించుట తప్పని బోధించినది, అందువలన పొరుగువానిని దోచుకొను ఏ వ్యక్తి అయినా ఆ ఆజ్ఞ అతిక్రమించాడు. అయితే, ఈ ఆజ్ఞ

సాధారణ దొంగతనము, మరియొకరి వస్తువులను తీసికొనుటకు ఒక ఇంటిలోనికి రహస్యముగా చొరబడడం వంటి వాటిని ఉద్ఘాటిస్తునట్లు కనబడదు. అయితే, ఒకరి యొక్క శక్తి చేత మరియొకరిని అతనిని హింసించుట “దోచుకొనడం” ద్వారా నిషేధించబడుతుంది. ఇప్పటి వలె, అప్పటి ధనికులు, బీదల నుండి దొంగిలించుటకు న్యాయ (అనైతికం కాదు) విధానాలు కనుగొనగలిగారు. వారు దీనిని చేసిన ఒక విధానము ఒక కూలి వానికి అతని కూలిని ఆలస్యముగా చెల్లించుట. ఒకవేళ ఒక ధనిక యజమాని ఒక కూలివాని కూలిని రాత్రంతయు ఉంచుకొంటే, ఆ పనివాడు అతని కుటుంబము శ్రమపడతారు, కాని ఆ బీద వానికి అతడు ఇవ్వవలసిన ధనముతో సంతోషించుటకు (బహుశా పెట్టుబడికి) ఆ ధనికునికి ఒక కొద్ది గంటలు కలిగియుంటాడు. ఆ పనివాని యొక్క కూలి వెనుకకు ఉంచుకొనుట చేత, ఆ ప్రభావములో, ఆ యజమాని, అతనిని హింసించి దోచుకొనుచున్నాడు.

**వచనము 14.** ఆయన యొక్క ప్రజలు **చెవిటివాని తిట్ట కూడదు, గ్రుడ్డివానియెదుట అడ్డముపేయకూడదు** అని చెప్పుట చేత, దేవుడు వారు వికలాంగులను చులకనగా చేయకూడదని సూచించాడు. అయితే, ఈ ఆజ్ఞ వికలాంగులకు వ్యతిరేకంగా హింస, లేక వారి నుండి ధనము తీసికొనడం వంటి వాటిని నిషేధించలేదనేది స్పష్టము (అలాంటి క్రియలు ఇతర ఆజ్ఞల చేత నిషేధించబడవచ్చు). అలాంటి వైకల్యాలతో తేలికగా ఉండకుండా ఇతరులను నివారించుటకు ఇది ఉద్దేశించబడినది. ఇశ్రాయేలీయులు వారిని ఎలాగో తక్కువగా, మానవులకన్నా తక్కువగా, లేక కేవలం ఇతరులను సంభ్రపరచుటకు మంచివారిగా చూడకూడదు. Clyde M. Woods వ్యాఖ్య తగినది:

> ఒక చెవిటివాడు అతడు వినలేని దూషణను ఆపలేడు, లేక ఒక గ్రుడ్డివాడు అతడు చూడలేని అడ్డంకులను తొలగించలేడు గనుక, అలాంటి వ్యక్తులు క్రూరమైన హేళన మరియు హానికరమైన ఆట యొక్క బాధితులుగా చేయబడుదురు. అయితే, దేవుని యొక్క ప్రజలు, బలహీనులను నిందించకూడదు, కాని నిస్సహాయులకు సహాయపడుతూ పగతీర్చుకొను, దేవుని భయము వలన వారిపట్ల అనుకూలమైన ఆదరణ చూపాలి.[5]

ఒకరి పొరుగువాని పట్ల ఒక వ్యక్తి యొక్క ప్రేమ వైకల్యం గలవారిపట్ల గౌరవం వారికి సహాయపడి ఆదరించడం రెండు చూపడం అవసరమవుతుంది.

**వచనం 15.** తరువాత దేవుడు ఇశ్రాయేలీయులు **తీర్పు** ఎలా తీర్చాలి అనేదానిని గూర్చి చెప్పాడు. అప్పటి న్యాయవ్యవస్థ నగరము యొక్క ద్వారము యొద్ద వాయిదాలు జరుపబడేవి. అక్కడ నగరం యొక్క మనుష్యులు తీర్పులో కూర్చొనేవారు, తప్పుచేయుటలో అనుమానించబడిన ఒకరి విషయము, ఒక పౌరుని చేత మరియొకనికి వ్యతిరేకంగా ఫిర్యాదు, లేక కేవలం ఒక పౌర సంబంధ విషయములో ఒక నిర్ణయం కొరకు అవసరత. అలాంటి వాయిదాలలో ఏ ఇశ్రాయేలీయుడైన అతని తీర్పు ఇచ్చుటకు పిలవబడవచ్చు. తీర్పులో కూర్చొను ఒకనికి యెహోవా యొక్క సూచన అతడు న్యాయంగా పక్షపాతం లేకుండా ఉండాలి.

పక్షపాతము పొరపాటుగా ప్రకటించబడినది. ఇశ్రాయేలీయుడు **బీదవాడని**

**పక్షపాతము చేయకూడదు, గొప్పవాడని అభిమానము చూపకూడదు.** అతడు ఖచ్చితంగా నిష్పక్షపాతంగా, అతని భావనలపై ఆధారపడని లేక అతని ఇష్టా అయిష్టాలపై ఆధారపడని, కేవలం ఆ విషయం యొక్క వాస్తవాలపై నిర్ణయం చేయాలి.

**వచనము 16.** దేవుని యొక్క ప్రజలచేత నివారించబడవలసిన మరియొక పొరపాటు కొండెము. ఒక వ్యక్తి **ప్రజలలో కొండెములాడుచు తిరుగకూడదు.** "కొండెములాడు" ఒక వ్యక్తి ఇతరులపై చెడుగా ప్రభావం చూపు కథలను మరల మరల, ఆ కథలు నిజమైన కాకపోయినా చెప్పువాడు. అతడు ఒక ఇతరులను గూచి ఎల్లప్పుడు చెడుగా మాట్లాడుతూ ఉండు ఒక ఆధారం లేని పుకారు, లేక ఒక పుకార్ పుట్టించువాడు. ఈ ఆజ్ఞ ఇశ్రాయేలీయుడు ఆ రకమైన వ్యక్తి కాకూడదని చెప్పుచున్నది. అది స్పష్టముగా ప్రకటిస్తుంది: ఒకరు ఇతరులను ప్రేమించుచు వారిపై కొండెములాడలేరు.

16వ వచనము యొక్క రెండవ భాగము, **నీ సహోదరునికి ప్రాణ హానిచేయ చూడకూడదు** అని చెప్పుచున్నది. స్పష్టముగా, ఒక ఇశ్రాయేలీయుడు అతని పొరుగువాని అసంజస మరణమునకు దారితీయు ఏ క్రియ[6] (లేక అలక్ష్యం) అయినా నివారించాలి అని దీని అర్థము. NIV, "నీ పొరుగువాని ప్రాణమునకు హానికరమైనది ఏదియు చేయకుము" అని అనువదిస్తుంది. ఈ ఆజ్ఞ "ఒక పొరుగువాని యొక్క *జీవితం* (. . . హెబ్. 'రక్తము') ప్రమాదములో ఉన్నపుడు పనిలేకుండా లేక భిన్నంగా ఉండువారు, చేరియుండుటకు కోరనివారిని" సూచిస్తుంది.[7] మరియొక సూచన ఏదనగా ఒక అబద్ధ నిందారోపణ చేయుటవలన లేక అతనిని రక్షించుటకు ఏ కార్యము చేయకుండా ఉండుట చేత మరియొకరి జీవితమును ప్రమాదములో ఉంచునట్లు చేయు మాటలు. షరతు ఒకడు తన పొరుగువాని మరణము ద్వారా లాభము పొందుటకు ప్రయత్నము చేయకూడదు అని అనువదించవచ్చు.[8] వచనము ఒకరు హత్య చేయకూడదు అని చెప్పడం లేదు గాని, ఈ విధానాలలో దేనిలోనైన మరియొకరి మరణమునకు దారితీస్తే అది అతనిని చంపుటతో సమానమని సూచిస్తుంది. పర్యవసానంగా, ఈ శాసనము ఆరవ ఆజ్ఞకు సమానం చేయబడవచ్చు: "నరహత్య చేయకూడదు" (నిర్గమ. 20:13).

**వచనము 17.** తరువాత, యెహోవా, **నీ హృదయములో నీ సహోదరుని మీద పగపట్టకూడదు** అని చెప్పాడు. ఈ సూచన మోషే ధర్మశాస్త్రము కేవలం తప్పుడు క్రియలను మాత్రమే కాకుండా తప్పుడు ఆలోచనలను కూడ నిషేధించినదని నిర్ధారిస్తుంది. అయితే, తన పొరుగువానిని ద్వేషించకుండ ఉండుట అతనిని గద్దించు అవకాశము నుండి తొలగించలేదు. వాక్యము ఒకడు **పొరుగువాని పాపము వాని మీదికి రాకుండునట్లు తప్పక గద్దింపవలెను** కాని అతడు దానిని ఆ విధానములో చేయాలి.

ఊహించబడిన పరిస్థితి ఒకని యొక్క పొరుగువాడు అతనికి ఏదో పొరపాటు చేసినట్లు కనబడుతుంది. సరియైన స్పందన ఏమైయుండవచ్చు? అతనిని ద్వేషించుటకు బదులుగా, మనస్తాపం చెందినవాడు తప్పుచేసిన పొరుగువానిని "గద్దించాలి"; కాని అతడు తాను తప్పుగా పాపముచేసానని అనుకొనునట్లు చేయకూడదు. అతడు తన పొరుగువానిని శపించుట లేక కొండెములాడుట నుండి

దూరముగా ఉండాలి. ఖచ్చితంగా, అతని పొరుగువానిని శారీరకంగా లేక ఆర్థికంగా బాధించుట చేత అతడు ప్రతీకారము తీర్చుకొనకూడదు. ఒకవేళ మనము ఈ విషయాలలో దేనినైన చేయవలసివస్తే, అతడు “పాపము విధించుకొంటాడు.” గద్దించుట ఒక పాపము కాదు; అది తప్పుచేసినవానికి అతడు చేసిన తప్పు ఏమిటి మరియు అది ఎలా సరిచేయబడాలి అని ప్రదర్శించు ఒక విధానము.

ఒకవేళ మనస్తాపము చెందినా వ్యక్తి ఈ విధానంలో స్పందిస్తే, అది బాధపడిన వాడికి ప్రేమను చూపుతుంది, మరియు ఆ ఇద్దరు ప్రజల మధ్య బహుశా వ్యత్యాసాలను సరిచేయవచ్చు. ఒక పొరుగువానిని ప్రేమించుట అనేది, ఆ పొరుగువాని చేత పొరపాటుగా చూపబడినా, ఒకరి హృదయంలో అతనిని ద్వేషించుట నివారించడమని అర్థము.

**వచనము 18.** ఈ వచనములో, వాక్యము యొక్క ముగింపునకు చేరుకొనుచున్నది. అది చెప్పిన తరువాత ఒక ఇశ్రాయేలీయుడు తన ప్రజల మీద (సహచర ఇశ్రాయేలీయులు) పగ తీర్చుకోవడానికి చూడకూడదు, నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించాలి అనే ఒక ప్రత్యేకమైన ఆజ్ఞను అది జతచేస్తుంది. అప్పుడు అది ఈ ఆజ్ఞ యొక్క ఆధారమును, అలాగే జారీచేసిన వారిని, పేర్లు చెప్పుతూ ముగించబడుతుంది: **నేను యెహోవాను**! ఈ వచనములో అనేక పదములు వ్యాఖ్యకు అర్హము.

**కీడుకు ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజలమీద కోపముంచు కొనకకూడదు.** క్రొత్త నిబంధన చేసినదానికన్నా ఎక్కువగా, మోషే ధర్మశాస్త్రము ప్రతీకారము ఆమోదించలేదు. ఏదేమైనా “కన్నుకు కన్ను” అనేది న్యాయ ప్రాముఖ్యతకు సంబంధించినది, ధర్మశాస్త్రము క్రింద నున్న ఒకరు వారికివారే ప్రతీకారము చేసికొనవలెనని దాని అర్థము కాదు.[9]

**నీ పొరుగు వానిని ప్రేమింపవలెను.** ఈ సందర్భములో “పొరుగువాడు” అనగా కేవలం ఒక తోటి ఇశ్రాయేలీయుడు అని కొందరు సూచించారు. ఒకవేళ ఈ వచనములో అది నిజము కూడ కావచ్చు, 19:34 అదేవిధమైన ఆజ్ఞను పరదేశులకు, అనగా, ఇశ్రాయేలీయులు కానివారికి సంబంధించి ఇచ్చినది. పర్యవసానంగా, నిజాయితీగల పాఠకుడు ఇశ్రాయేలీయులందరూ ప్రజలందరినీ (ఇశ్రాయేలీయులను పరదేశులను ఒకేవిధంగా) తమనుతాము ప్రేమించుకొనినట్లు ప్రేమించవలెనని దేవుడు ఆజ్ఞాపించాడని ముగించాలి.

**నిన్నువలె.** ఈ పదము దేవుడు ఇశ్రాయేలీయులను ఒకనిపట్ల ఒకడు చూపమనిన ప్రేమను అర్థము చేసికొనుటకు మూలము. ఉన్న అనేకమైన ప్రత్యేకమైన ఆజ్ఞలు, ఉండినవి, వ్యక్తుల మధ్య సంబంధమును పాలించుటకు ఇవ్వబడినవి. అయితే, ఒక నిర్దిష్టమైన పరిస్థితిలో ఒక పొరుగువానికి సంబంధించి ఏమి చేయాలో చెప్పుటకు, ఒకవేళ ఒక ప్రత్యేకమైన విషయమును సరిచేయుటకు ఆజ్ఞ లేకపోతే, ఇశ్రాయేలీయునకు “నేనేమి చేయాలి?” అనే ప్రశ్నకు సమాధానము తెలుసు. అతడు తనసుతాను ఇతరుల స్థానములో ఉంచుకొని అతడు ఎలా వ్యవహరించబడాలో పరిగణించాలి. ఇతరులను ప్రేమించు వ్యక్తి అప్పుడు అతనికి చేయాలని కోరిన దానిని చేస్తాడు. అతడు సులువుగా యేసు ఈ ఆజ్ఞకు అర్థముచెప్పినప్పుడు చేసినది చేస్తాడు:

“కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది” (మత్తయి 7:12).

యూదులు ఈ ఆజ్ఞ యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసికొన్నారు; అలాగే యేసు కూడ, అందువలననే ఆయన దానికి రెండవ గొప్ప ఆజ్ఞ అని పేరుపెట్టాడు (మత్తయి 22:39; మార్కు 12:31). క్రైస్తవులను ఇతరులతో వారి సంబంధాలలో పరిపాలించుచున్న ప్రాథమిక ఆజ్ఞ కూడ ఇదే (రోమా. 13:8, 9; గలతీ. 5:14; యాకోబు 2:8). వచనము 18, అప్పుడు, ఈ ముగింపునకు దారితీస్తుంది: దేవుడు ఆజ్ఞాపించినట్లు ఇతరులను ప్రేమించుటకు, ఒకడు అతడు ఏలాగు చూడబడాలని ఇష్టపడతాడో ఆలాగు వారిని చూడాలి.

## దేశము యొక్క విశిష్టతను కాపాడుట (19:19-37)

**[19]మీరు నా కట్టడలను ఆచరింపవలెను; నీ జంతువులను ఇతర
జాతిజంతువులను కలియనీయకూడదు; నీ పొలములో వేరు వేరు జాతుల విత్తన
ములు చల్లకూడదు; బొచ్చును నారయు కలిసినబట్ట వేసి కొనకూడదు. [20]ఒకనికి
ప్రధానము చేయబడిన దాసి, వెలయిచ్చి విమోచింప బడకుండగానేమి ఊరక విడిపింప
బడకుండగానేమి ఒకడు దానితో శయనించి వీర్యస్ఖలనము చేసినయెడల వారిని
శిక్షింపవలెను. అది విడిపింపబడలేదు గనుక వారికి మరణశిక్ష విధింపకూడదు.
[21]అతడు అపరాధ పరిహారార్థబలిని, అనగా అపరాధపరిహారార్థబలియగు పొట్టేలును
ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు యెహోవా సన్నిధికి తీసికొనిరావలెను.
[22]అప్పుడు యాజకుడు అతడు చేసిన పాపమునుబట్టి పాపపరిహారార్థబలియగు
పొట్టేలువలన యెహోవా సన్నిధిని అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను.
దీనివలన అతడు చేసిన పాపము విషయమై అతనికి క్షమాపణ కలుగును. [23]మీరు ఆ
దేశమునకు వచ్చి ఆహారమునకై నానావిధములైన చెట్లను నాటినప్పుడు వాటి
పండ్లను అపవిత్రముగా ఎంచవలెను. వాటి కాపు మీకు ఎక్కువగా ఉండునట్లు అవి
మూడు సంవత్సరములవరకు మీకు అపవిత్రముగా ఉండవలెను, వాటిని తినకూడదు.
[24]నాలుగవ సంవత్సరమున వాటి ఫలములన్నియు యెహోవాకు ప్రతిష్ఠితమైన
స్తుతియాగ ద్రవ్యములగును; అయిదవ సంవత్సరమున వాటి ఫలములను
తినవచ్చును; [25]నేను మీ దేవుడనైన యెహోవాను. [26]రక్తము కూడినదేదియు
తినకూడదు, శకునములు చూడకూడదు, మంత్ర యోగములు చేయకూడదు, [27]మీ
నుదుటి వెండ్రుకలను గుండ్రముగా కత్తిరింపకూడదు, నీ గడ్డపు ప్రక్కలను
గొరగకూడదు, [28]చచ్చినవారికొరకు మీ దేహమును చీరుకొనకూడదు, పచ్చబొట్లు మీ
దేహమునకు పొడుచు కొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను. [29]మీ దేశము
వ్యభిచరింపకయు దుష్కామ ప్రవర్తనతోనిండకయు ఉండునట్లు నీ కుమార్తె
వ్యభిచారిణియగుటకై ఆమెను వేశ్యగా చేయకూడదు. [30]నేను నియమించిన విశ్రాంతి
దినములను మీరు ఆచరింపవలెను నా పరిశుద్ధస్థలమును మన్నింపవలెను; నేను
యెహోవాను. [31]కర్ణపిశాచిగలవారి దగ్గరకుపోకూడదు, సోదె గాండ్రను వెదకి వారివలన**

**అపవిత్రత కలుగజేసికొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను. [32]తల నెరసినవాని యెదుట లేచి ముసలివాని ముఖమును ఘనపరచి నీ దేవునికి భయపడవలెను; నేను యెహోవాను. [33]మీ దేశమందు పరదేశి నీ మధ్య నివసించునప్పుడు వానిని బాధింపకూడదు, [34]మీ మధ్య నివసించు పరదేశిని మీలో పుట్టినవానివలె ఎంచవలెను, నిన్నువలె వానిని ప్రేమింపవలెను, ఐగుప్తుదేశములో మీరు పరదేశులై యుంటిరి; నేను మీ దేవుడనైన యెహోవాను. [35]తీర్పు తీర్చునప్పుడు కొలతలోగాని తూనికెలోగాని పరిమాణములోగాని మీరు అన్యాయము చేయకూడదు. [36]న్యాయమైన త్రాసులు న్యాయమైన గుండ్లు న్యాయమైన తూము న్యాయమైన పడి మీకుండవలెను; నేను ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన మీ దేవుడనైన యెహోవాను. [37]కాగా మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను; నేను యెహోవాను.**

అధ్యాయము యొక్క మూడవ మరియు ఆఖరి విభాగం జీవితము యొక్క వివిధ విషయాలతో ముడిపడిన నిబంధనలను కలిగియుంటుంది. వాటిలో చాలా వరకు దేవుడు ఇశ్రాయేలును పరిశుద్ధముగా ఉండుటకు ఇచ్చిన పిలుపును ప్రతిబింబించుచున్నట్లు కనబడుతుంది (ఇతరుల నుండి వేరుగా, విలక్షణముగా నుండు అనే భావనలో) అందువలన వారు ఇతరులపట్ల వారి ప్రేమను మంచిగా ప్రదర్శించగలరు.

**వచనము 19. రెండురకాల . . . జంతువుల** కలయిక, **రెండు రకాల విత్తనాలు** చల్లుట, లేక **రెండు రకాల బట్ట** కలిసి నేసినదానిని ధరించుట వంటి విషయాలను కలిపి, యెహోవా వేరువేరు వస్తువుల కలయికను నిషేధించాడు. R. Laird Harris ఈ ఆజ్ఞల యొక్క సాధ్యమగు వేర్వేరు అర్థాలను చర్చించాడు. బహుశా రెండు రకాల విత్తనాలను ఒక పొలములో చల్లుత వేర్వేరు సమయాలలో ఫలించు పంటలను కోయుటకు కష్టముగా మార్చుతుంది. రెండు రకాల బట్టలతో ఒక వస్త్రమును తయారుచేయుట అస్థిరమైన సంకోచము వలన ఒక సమస్యగా ఉంటుంది. రెండు రకాల పశువులను కలుపుట, ఆయన చెప్పినట్లు, ఇశ్రాయేలీయులు గుఱ్ఱములను గాడిదలను గాడిదలను (ఇది అసమంజసమైన) ఉత్పత్తి చేయుటకు కలుపకూడదు లేక వారి మంచి ఐగుప్తు జంతువులను కనాను తక్కువ జాతియైన వాటితో కలుపకూడదని అర్థము కావచ్చు. మరింతగా, ఎద్దును గాడిదను జతచేసి భూమిని దున్నకూడదు అనేదానిని వాక్య భాగము సూచిస్తుంది (ద్వితీ. 22:9-11 చూడుము).[10]

ఈ నియమాల యొక్క ఖచ్చితమైన శబ్దార్థాలకు సంబంధం లేకుండా, ఒకరు అవి ఇశ్రాయేలు ప్రజలకు లాభదాయకము అని ఊహించగలరు. దేశముల మధ్య ఇశ్రాయేలీయుల పరిస్థితి కొరకు ఒక సారూప్యతగా పనిచేయుటకు అవి ఉద్దేశించబడినవన్నట్లు అది కనబడుతుంది. జంతువులు, పంటలు, బట్టలు **కలపబడడం** వలె కాకుండ, ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధత - దేవుని ప్రజల వలె వారి యొక్క ప్రత్యేక స్థాయి - వారి నీతిని విలీనము చేయు విధముగా వారు లోకముతో "కలవకూడదు." దేవుని యొక్క ప్రజలు వారికి ఆయనపట్ల ఉన్న భక్తిలో

వేరుగావుండడం నిజానికి వారి పొరుగువారి కొరకు ప్రేమ యొక్క ఒక వ్యక్తీకరణ: ఇతరుల కొరకు వారు చేయగల శ్రేష్ఠమైన విషయం "దేశములకు ఒక వెలుగుగా" ఉండడం (యెషయా 42:6); వారు దేవునికి సంపూర్ణముగా అర్పించుకొని, ఇతరుల నుండి వేరుగా ఉండడం కొనసాగిస్తే తప్ప, వారు అలాంటి ఒక వెలుగుగా ఉండలేరు.

**వచనములు 20-22.** దృష్టి ఒక ఇశ్రాయేలు **పురుషుడు ఒకనికి ప్రధానము చేయబడిన దాసితో శయనించిన** దృశ్యమునకు తిరుగుతుంది (19:20). మరియొక మాటలలో, ఈ ఆజ్ఞ తన భార్య లేక తన దాసి కాని ఒక స్త్రీతో కాదు గాని, మరియొక పురుషునికి చెందిన - **విమోచింప**బడని లేక విడిపింపబడని ఒక ఆడ దాసితో లైంగిక కలయిక కలిగియుండడం గూర్చి. జారత్వము ఒక ప్రధాన నింద కావడం వలన, ఒక ప్రశ్న తలెత్తవచ్చు: "ఈ ఇద్దరు వ్యక్తులు రాళ్లతో కొట్టబడాలా?" ఇది ఒక పాపము అగుటలో అనుమానము ఏదియు లేనప్పటికీ, యెహోవా వారిరువురికి . . . **అది విడిపింపబడలేదు గనుక మరణశిక్ష విధింపకూడదు** అని చెప్పాడు.[11] అలాంటి ఒక పాపము చేసిన ఆ దంపతులను శిక్షించాలి, అయినప్పటికీ శిక్ష యొక్క వివరాలు ఇవ్వబడలేదు (19:20). **అతని పాపమును సరిచేసికొనుటకు, ఆ వ్యక్తి ఒక అపరాధ పరిహారార్థబలిని, ఒక పొట్టేలును అతని కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు** ఒక యాజకునికి అర్పించాలి. ఆ ప్రాయశ్చిత్తమునకు ఫలితముగా, అతనికి **క్షమాపణ** కలుగును (19:21, 22).

ఈ ఆజ్ఞ యొక్క ఆలోచన ఎవరైనా పొరపాటు చేసినప్పుడు, అతనికి మరియు అతని చేత ఒక సరియైన ప్రతిస్పందన ఇవ్వబడ వలసిన అవసరం ఉన్నట్లుగా కనబడుతుంది. స్పష్టముగా, వర్ణించబడిన విధానంలో పాపము చేసిన ఒక వ్యక్తిని రాళ్లతో కొట్టడం అన్యాయముగా ఉంటుంది (అతడు శయనించిన స్త్రీని రాళ్లతో కొట్టడం కూడ మరింత అన్యాయము). అలాగే తన పాపము కొరకు క్షమాపణ అడుగకుండా ఒక అపరాధ పరిహారార్థబలిని తీసికొనిరాకుండుట అతనికి పొరపాటుగా ఉంటుంది. సరియైన విషయము చేయుటలో వైఫల్యం పాపులను బాధపెదతుంది. అలాగే అది సమాజమును కూడ బాధపెడుతుంది. ఇతరులను ప్రేమించుటకు ఒక వ్యక్తి అతడు తప్పు చేసిన తరువాత సరియైనది చేయుట అవసరమవుతుంది. ప్రతి దేవుని యొక్క ప్రజలు తప్పు చేసి, పాపము చేయుదురు; ప్రాముఖ్యమైన విషయము, వారి మంచి కొరకు సమాజము మంచి కొరకు, ప్రతి పాపి అతని తప్పులను సరిచేసికొనుటకు తన చేయగలిగినంత చేయాలి.

**వచనములు 23-25.** తరువాత ఆజ్ఞ ఇశ్రాయేలీయులు కనానులో నివాసము ఏర్పరచుకొనిన తరువాత వారి జీవితమునకు సంబంధించినది. యెహోవా, వారు వాగ్దాన దేశములోనికి ప్రవేశించిన పిమ్మట, వారు **ఆహారమునకై నానావిధములైన చెట్లను నాటుదురు** అని చెప్పాడు. **మూడు సంవత్సరములవరకు**, వారు ఈ చెట్లను పెరుగనిచ్చి అవి ఏవిధమైన **కాపు** ఇచ్చిన ఉత్పత్తి చేయాలి. వారు ఆ కాపును కోయకూడదు; అది వారికి **అపవిత్రము**[12] (19:23). **నాలుగవ సంవత్సరమున**, వారు ఫలములన్నిటిని యెహోవాకు ఇవ్వాలి; అది **యెహోవాకు ప్రతిష్ఠితమైన స్తుతియాగ ద్రవ్యముగా** అర్పించాలి (19:24). కేవలం **ఐదవ సంవత్సరమున** వారు నాటిన చెట్ల **ఫలములను తినవచ్చు** (19:25).

ఈ అవసరతల కొరకు వివరణ బహుశా మొదటి మూడు సంవత్సరముల యొక్క పంట అతి తక్కువ అగుటచేత కావచ్చు; ఆ సమయములో ఆ చెట్ల నుండి పంటను కోయకుండ యుండడం మంచి వ్యవసాయ ఆచరణ.[13] నాలుగవ సంవత్సరములో వచ్చిన నిజమైన పంట, యెహోవాకు అర్పించుటచేత ఇశ్రాయేలీయులు వారి సమర్పణను ప్రదర్శిస్తారు. అలాచేయడం దేవునికి ప్రథమ ఫలములను అర్పించచు ఉండవచ్చు.[14] నాలుగవ సంవత్సరము తరువాత, ప్రజలు ఆ పంటను తినవచ్చు, కాని అనుమానం లేకుండ యెహోవాకు వారి తోటల నుండి అర్పణలు చేయడం కొనసాగించాలి. ఒకవేళ వారు అలా చేస్తే, వారు దీవెనను అనుభవించగలరు.[15]

యెహోవాకు నాలుగవ సంవత్సరము యొక్క పంటను ఇవ్వడం దేవునిలో ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధత వారి నమ్మకమును ప్రదర్శించినది. వారి చెట్ల నుండి మొదటి పంటను ఒకవేళ వారు దేవునికి అర్పిస్తే వారు ఎలా జీవించగలరు? ఏదో విధంగా, దేవుడు పోషిస్తాడని, వారు నమ్మారు. ఏది శ్రేష్ఠమైనదో దేవునికి తెలుసని నమ్ముతూ, ఆ నమ్మకముపై పని చేయుచు, నమ్మిన ప్రతి వ్యక్తి మరియు ప్రజలందరూ కలిసి ఒక మొత్తముగా ఇరువురు లబ్ధిపొందుదురు.[16]

**వచనములు 26-28.** యెహోవా తరువాత వివిధ అన్య ఆచారాలపై దృష్టియుంచి, ఇశ్రాయేలీయులు కనానుకు ప్రవేశించినప్పుడు (19:23) వారు కొన్ని విగ్రహారాధన ఆచారాలను చేయుటకు శోధింపబడవచ్చని సూచించుచున్నాడు. (1) బహుశ వారి దేవతలకు బలి అర్పించు సందర్భములో, ఆ దేశము యొక్క ప్రజలు **రక్తము** తీయకుండ మాంసము **తినవచ్చు** (19:26). (2) అన్యజనులు దేవతలు లేక ఆత్మల చిత్తమును నేర్చుకొనుచున్నామనివారు పేర్కొనుచు వారు **శకునములు మంత్రయోగములు చేయవచ్చు** (19:26). (3) వారు వారి నుదుటి వెండ్రుకలను **గడ్డపు** ప్రక్కలను కొంతమంది దేవుళ్ళు యొక్క ఆరాధికులమని లేక ఒక మాట ఆచారము యొక్క సభ్యులను ఆచరించుచున్నామని ప్రదర్శించుదురు (19:27). (4) దేవతల యొక్క ఆకర్షణను ఆకర్షించుటకు లేక **చచ్చినవారి** సహాయమును బతిమాలుటకు వారు వారి దేహాలపై **చీరుకొదురు**;[17] వారి దేహములపై **పచ్చబొట్లు** పొడుచుకొనుట చేత వారి అన్య మతఆచారమును చూపిస్తారు (19:28).[18]

ఇశ్రాయేలీయులు ఈ ఆచారాలలో దేనిలోను పాలుపంచుకొనకూడదు. వారికి ముందుగానే వారు రక్తము తినకూడదని చెప్పబడినది; కనానీయుల యొక్క విగ్రహారాధన ఆచారాలు ఆ ఆజ్ఞకు లోబడుటకు మరియొక కారణము అందించినది. వారు నడిపింపు కొరకు కేవలం దేవునిని అడగాలి; వారు శకునములు లేక మంత్రయోగములలో ఉండకూడదు (19:31 చూడుము). ఇంకా, రకరకాల వెండ్రుకల కత్తిరింపు, గడ్డము, కత్తిరింపులు, అలాంటి మత ఆరాధన సభ్యులు ధరించు పచ్చబొట్లు నివారించుట చేత అన్యమతము యొక్క వారి ఆమోదము లేక సభ్యులని ప్రదర్శింపబడుటకు వారు జాగ్రత్తగా ఉండాలి. క్లుప్తంగా, ఇతర మతములను ఆచరించు వారితో తమ్మును తాము గుర్తుపట్టేలా చేసే అన్ని రకాల ప్రవర్తనలను వారు నిర్మూలించాలి. వారు ఒక పరిశుద్ధ జనాంగము, ప్రత్యేకింపబడిన ఒక ప్రజలు; వారు వారి పరిశుద్ధతను విగ్రహారాధన సంబంధమైన మతముల యొక్క ఆచారాలు ప్రదర్శనలు నివారించుట చేత చూపించాలి.

మరల, అలాచేయడం వలన, వారు పొరుగువారిపట్ల వారి ప్రేమను చూపిస్తారు. వారు నివసించిన లోకమును దీవిన్చుటకు, ఇశ్రాయేలీయులు వారి విలక్షణమైన గుర్తింపును నిర్వర్తించాలి - మరియు వారు ఆ గుర్తింపును వారి అన్యజన పొరుగువారి యొక్క విధానాలను అంగీకరించుటకు తిరస్కరించుట చేత కలిగియుంటారు. వారు కేవలం ఇతరుల నుండి వేరుగా ఉండడము వలన మాత్రమే ఇవరికి ఒక దీవెనగా ఉండగలరు. ఈ అవసరతలను పాటించుట యొక్క ప్రాముఖ్యత దేవుని యొక్క ప్రకటన: **నేను యెహోవాను** అనే దానితో ఉద్ఘాటించబడినది.

**వచనము 29.** తరువాత శాసనం కనానీయుల మతపరమైన ఆచరణలకు కూడ జతచేయబడియుండవచ్చు. యెహోవా, **నీ కుమార్తె వ్యభిచారిణియగుటకై ఆమెను వేశ్యగా చేయకూడదు** అని ఆజ్ఞాపించాడు. బహుశ ఆయన మతవ్యవస్థ వ్యభిచారిణిలు - అన్య దేవతల దేవాలయాలలో పనిచేయు వేశ్యలను సూచించుచున్నాడు. ఈ అనువాదము ఈ సందర్భమునకు సరిపోతుంది. అయితే, ఏ రకమైన వ్యభిచారము లోనికైన ఒకరి యొక్క కుమార్తెను విక్రయించడం ఈ వచనము చేత ఖండించబడుతుంది.

ఈ నిషేధము కొరకు ఇవ్వబడిన కారణము ఏదనగా, ఒకవేళ ఇశ్రాయేలు వ్యభిచారము చేయుటకు శోధనలో పడితే, ఆ **దేశము దుష్కామప్రవర్తనతో నిండియుంటుంది**. పాపమునకు వ్యాపించు ధోరణి కలదు. ఒకవేళ ఒకరిచేత వ్యభిచారము ప్రోత్సహింపబడితే, అది త్వరలోనే అందరిచేత హత్తుకొనబడుతుంది. ఫలితము దేవుడు వారికిచ్చిన దేశమును పాపముతో నిండిన ఒక ప్రజలు పాడుచేయడం.

**వచనము 30.** ఒకవేళ ఈ అధ్యాయము యొక్క ఈ విభాగము కనాను దేశములోనికి వారు చేరుకొనినప్పుడు ఇశ్రాయేలు ఎలా ప్రవర్తించాలి అనే దానితో వ్యవహరిస్తే, 19:30 దానికి ముంగా వచ్చుదానిని మరియు దానిని అనుసరించి వచ్చుదానితో ఒక విభేదముగా పనిచేస్తుంది. కనాను ప్రజల యొక్క ప్రవర్తనను అనుకరించుటకు బదులుగా, దేవుని ప్రజలు దేవుని యొక్క విషయాలను ఘనపరచాలి: వారు **విశ్రాంతిదినములను ఆచరించి పరిశుద్ధ స్థలమును మన్నించాలి**. "విశ్రాంతిదినములు" అనే బహువచనము ప్రతి వారపు విశ్రాంతిదినములు, పరిశుద్ధ దినములు, పండుగలు మరియి విశ్రమకాల సంవత్సరం యొక్క సంపూర్ణ కాలెండర్ సూచిస్తుంది. "పరిశుద్ధస్థలము" అనే పదము ఇక్కడ పర్ణశాల గూర్చి మాటలాడుతున్నది కాని అది నిర్మించబడిన తరువాత అది దేవాలయమునకు అన్వయించబడుతుంది. ఈ ఆజ్ఞలు వాగ్దానదేశము అన్యదేవుళ్ళ ఆరాధన స్థలముగా మారకూడదు, గాని కేవలం యెహోవా దేవుడు మాత్రమే ఆరాధింపబడు ఒక స్థలముగా ఎల్లప్పుడు ఉండాలి అని సూచిస్తుంది.

**వచనము 31.** చివరి నిషేధము స్పష్టముగా కనాను యొక్క అన్యాచారముతో ముడిపడినది అనగా ఇశ్రాయేలు **కర్ణపిశాచిగలవారు లేక సోదెగాండ్రను వెదకకూడదు.** "కర్ణపిశాచిగలవాడు" మరణించిన ఒక వ్యక్తికి ఇంకా సజీవంగా ఉన్న ఒకరికి మధ్య ఒక మధ్యవర్తిగా పనిచేయువాడు. ఒక "సోదెగాడు" ఆత్మలోకము నుండి ఈ లోకములో ఉన్నవారికి సందేశములను తెస్తాడు.

4 వ వచనములో నున్న ఆజ్ఞ విగ్రహాల యొక్క ఆరాధన లేక తయారీ నిషేధించినది. 26 వచనము "శకునములు" మరియు "మంత్రయోగాలు" భవిష్యత్తును అంచనా వేయుటకు లేక అన్య అర్థము చేత ప్రశ్నలకు జవాబిచ్చుటకు ప్రయత్నించుచున్న విధానాలకు వ్యతిరేకంగా నిషేధాలు కలిగియున్నది. 27 మరియు 28 వచనములు అన్యమత ఆచారములను అనువర్తించుకొనుటను నిషేధించాయి. చివరిగా, 31 వచనము నడిపింపు కొరకు ప్రజలు అన్య ప్రవక్తలకు సమానమైన వారిని సంప్రదించకూడదని చెప్పుచున్నది. యెహోవా ఇశ్రాయేలు అన్యజన మత సిబ్బంది యొక్క సూచన అనుసరించకూడదని స్పష్టము చేశాడు. ద్వితీయోపదేశకాండము 18:9-14 అదేవిధమైన నియమము బోధిస్తుంది మరియు ఇశ్రాయేలు, అన్యజన మతపరమైన నాయకుల చేత నడిపింపబడుట కన్నా, దేవుని నుండి ప్రవక్తలను అనుసరించాలి (ద్వితీ. 18:18, 19).

అన్యమతం ఆచరించువారిని అనుసరించుటకు తిరస్కరించుట, కానీ బదులుగా దేవుని యొక్క సూచనలను వినడం, ఇశ్రాయేలును ఒక శ్రేష్ఠ జనాంగముగా మరియు దాని దేశమును ప్రతి ఒక్కరి కొరకు, అక్కడ నివసించు పరదేశులతో కలిపి, ఒక శ్రేష్ఠ స్థలముగా, చేస్తుంది. ఈ ఆజ్ఞను పాటించుట, మరియొక మాటలలో, "నీ పొరుగువానిని ప్రేమించుము" అనే ఆజ్ఞకు లోబడుటకు ఒక విధానం కావచ్చు.

**వచనము 32.** ఈ అధ్యాయము యొక్క చివరి వచనాలలో, ఇతరుల చేత సులువుగా ప్రయోజనకరముగా తీసికొనబడు ప్రజలకు సంబంధించి యెహోవా ఆజ్ఞలు ఇచ్చాడు. మొదట, ఆయన ప్రతి ఇశ్రాయేలీయుడు **తలనెరసినవానియెదుట లేచి ఘనపరచవలెను** అని ఆజ్ఞాపించాడు. ఈ ఆజ్ఞ స్పష్టముగా "ప్రతివాడు తన తల్లికి తండ్రికి భయపడవలెను" అనే దానికి సంబంధించినది (19:3), కాని ఆ ఆజ్ఞకు మరియొక కోణమును కలుపుతుంది. ఇశ్రాయేలీయుడు కేవలం తన స్వంత తల్లికి తండ్రికి మాత్రమే కాదుగాని, ప్రతి ఒక్కరిని కూడ గౌరవించాలి. తలనెరసిన వారందరూ గౌరవించబడి ఘనపరచబడాలి.

ఈ ఆజ్ఞ ఎందుకు అవసరము? సంవత్సరములు పైబడుచుండగా యవ్వన శక్తి కోల్పోతాము. వయస్సు మళ్లినవారు, అనారోగ్యాల కారణంగా, తరచుగా కాపాడబడరు; యవ్వన పేటగాళ్ళచేత వారు తమను తాము రక్షించుకొనలేరు. ఈ ఆజ్ఞ నిస్సహాయులను కాపాడుటకు, అలాగే వారి విలువను తెలియజేయుట ద్వారా వారిని ప్రోత్సహించుటకు ఉద్దేశించబడినది. ఇశ్రాయేలీయులు ప్రేమించ వలసిన "తలనెరసినవారు" "పొరుగువారి" మధ్య ఉన్నారు.

**వచనములు 33, 34.** నిందకు తగిన ఒక రెండవ గుంపు బాధితులు **పరదేశులు,** దేవుని ప్రజల మధ్య నివసించు ఇశ్రాయేలీయులు కానివారు. నిర్వచనము బట్టి, పరదేశులకు స్థలము ఉండదు. వారికి వారు అవసరతలో ఉన్నప్పుడు రక్షించుటకు వారిని ఆదరించుటకు కుటుంబము, జాతి, లేక వంశము కాని లేదు. అందువలన, వారు, సులువుగా తీసికొనబడి అవమానంగా చూడబడుదురు. ఒక ఇశ్రాయేలీయుడు ఆలోచించవచ్చు, "ఈ పరదేశి వలన లాభము ఎందుకు తీసికొనకూడదు? అతడు దేవుని ప్రజలలో ఒకడు కాదు. అతడు ఇక్కడ మన కృపను బట్టే మనము అతనిని నివసించుటకు అనుమతించుట వలనే ఉన్నాడు. అతనిని ప్రేమించుటకు

ఆదరించుటకు కారణము లేదు. మన దేశము బయట ఉన్నా ప్రజలు ఎల్లప్పుడు మనలను బట్టి వారి స్వంత లాభము కొరకు ప్రయోజనం పొందుటకు మనలను త్వరగా తీసికొందురు; మనము కూడ వారికి అదేవిషయం ఎందుకు చేయకూడదు."

33 మరియు 34 వచనాలలో, దేవుడు ఆ ప్రశ్నకు సమాధానమిచ్చాడు. ఆయన ఇశ్రాయేలీయులకు వారు ఈ పరదేశులను **బాధింపకూడదని** చెప్పాడు. ఆయన ఒక ఇశ్రాయేలీయుడు ఒక పరదేశికి మరియొక ఇశ్రాయేలీయునికి మధ్య వ్యత్యాసము చేయకూడదు అని జతచేసాడు. అతడు తన్నువలె తన పొరుగువానిని ప్రేమించాలి, అతడు పరదేశిని తన్నువలె ప్రేమించాలి! ఈ సందర్భము ఆరంభములో ఇవ్వబడిన ఆజ్ఞకు చాలా దూరముగా ఆ ఆజ్ఞ ఇవ్వబడినది. ఇశ్రాయేలీయులు కేవలం పరదేశులకు పొరపాటు చేయుటకు తిరస్కరించడం మాత్రమే కాదుగాని, వారి మధ్యనున్న పరదేశులను ఆశీర్వదించుటకు వారు చేయగలిగినదంతయు చేయుట చేత ఒక అనుకూల చర్యను కూడ తీసికోవాలి. ఒకవేళ ఒకడు తననుతాను ప్రేమించుకొనునట్లు ఇతరులను ప్రేమిస్తే అదే అవసరమైనది. ఈ ఆజ్ఞ ఇశ్రాయేలు చేత నిందించబడు రక్షణలేని నివాసితులైన పరదేశులను కాపాడుటకు మాత్రమే కాదుగాని, ఇది దేవుని యొక్క ప్రజలు వారు వారి స్వంత స్నేహితులు కుటుంబము వారిని ఆదరించునట్లు ఇశ్రాయేలు ప్రజలు కాని వీరిని ఆదరించుట కొరకు ప్రోత్సహించినది!

పరదేశులను మంచిగా యెంచుమని దేవుడు అప్పగించుటకు కారణం ఇశ్రాయేలీయులు వారికివారు ఒకప్పుడు పరదేశులు కావడం: వారు **ఐగుప్తుదేశములో పరదేశులై యుంటిరి**. ఆ అనుభవము ఈ పరదేశులతో సానుభూతి చూపుట నేర్పించి మరియు వారు యెంచబడ వలెనని కోరుకొనినట్లుగా వారిని వీరు యెంచుటకు ఆ ఆజ్ఞను లోబడుటకు ఒక ఆశను రేకెత్తించినది. ఇతరుల పట్ల ప్రేమ ఒకరి యొక్క స్వంత ప్రజలకు పరిమితం కాకూడదని ఇశ్రాయేలు నేర్చుకొనవలసిన అవసరం ఉన్నది; అంతేకాదు, ఇతరులను ప్రేమించడం అనగా వారిమధ్యనున్న పరదేశులను కూడ ప్రేమించమని అర్థము.

**వచనములు 35, 36.** వాణిజ్య లావాదేవీలలో పనిచేయు బాధితుల యొక్క మూడవ విభాగములో, మార్కెట్ స్థలములో కొనుగోలుచేయుట విక్రయించుట చేయువారు. వారి ప్రాథమిక వస్తువులు మోసగించు త్రాసులుగల, ఒకరు ఒక తెలివైన నిజాయితీలేని వ్యాపారస్తుని చేత మోసగించబడవచ్చు. ఒక సరఫరాదారుని నుండి ఏదైనా కొనుగోలు చేయునప్పుడు, అలాంటి ఒక వ్యాపారి త్రాసులను తూయుటకు చాలా అధికముగా నున్న ఒక బరువును ఉపయోగించును లేక చాలా అధికమైన పరిమాణంగల ఒక కొలతను వాడతాడు; అందువలన న్యాయముగా కన్నా అతడు తన డబ్బు కంటె ఎక్కువగా పొందుతాడు. అనుమానం లేని ఒక కొనుగోలుదారునికి అతడు ఏదైనా అమ్మినప్పుడు, అతడు ఒక తేలికైన బరువును లేక ఒక చిన్న పరిమాణ కొలతను వాడతాడు అందువలన కొనుగోలుదారుడు 2 పౌండ్ల ఉత్పత్తికి చెల్లిస్తాడు కాని ఇంటికి కేవలం 1½ పౌండ్ల సరుకును తీసుకెళతాడు. ఈ అన్యాయమైన వ్యాపారితో వ్యవహరించుచున్న వ్యక్తి వ్యాపారి యొక్క తూనికలు బరువులపై ఆధారపడ్డాడు గనుక, తననుతాను మోసగింపబడకుండా కాపాడుకొనుటకు అతనికి మార్గము లేదు.

ఈ ఆజ్ఞ ఎవరైనా మోసమైన కొలతలు, **తూనికెలు**, **పరిమాణములు** ఉపయోగించి

ఒక వ్యాపార లావాదేవీలో ఉన్నచో దాన్ని అన్యాయముగా చేస్తుంది. అతడు **న్యాయమైన గుండ్లు** న్యాయమైన "పరిమాణపు" కొలతలు - ఒక **న్యాయమైన తూము** (దాదాపుగా ఒక బుషెల్) మరియు ఒక **న్యాయమైన పడి** (దాదాపుగా ఒక గాలన్) ఉపయోగించవలెనని ఆజ్ఞాపించాడు.

ఇశ్రాయేలు యొక్క వ్యాపారులు నిజాయితీగా ఉండుటకు ఇవ్వబడిన కారణము ఏదనగా, వారిని **ఐగుప్తు** నుండి బయటకు రప్పించిన **యెహోవా** వారి **దేవుడు** కావడం. దేవుడు వారికి కృప చూపించాడు, అందువలన వారు ఆయన యొక్క ఆజ్ఞలకు లోబడాలి - ఆయన ఆజ్ఞలు వారు వారియొక్క వ్యాపార లావాదేవీలలో ఖచ్చితంగా నిజాయితీగా న్యాయముగా ఉండాలని కోరాయి. వారు అలా చేసినప్పుడు, వారు వారి సహచర వ్యక్తులకు ప్రేమను చూపించగలరు.

**వచనము 37.** ఈ ఆజ్ఞల యొక్క సముదాయం ఒక సారాంశ ప్రకటనతో, ఈ అధ్యాయములో (మరియు ఎక్కడైన) ఇవ్వబడిన ప్రతి ఆజ్ఞ పాటించాలి. దేవుడు తనకుతానే ఇశ్రాయేలు **కట్టడలన్నిటిని విధులనన్నిటిని** అనుసరించాలి అని చెప్పాడు. రెండు విషయాలు నొక్కిచెప్పబడినది: దేవుని యొక్క ఆజ్ఞలు *అన్నియు* (కేవలం వాటిలో కొన్ని కాదు) *అనుసరించాలి* (కేవలం నమ్మడం కాదు). దేవుడు ఇచ్చిన అన్ని ఆజ్ఞలను పాటించుటకు ఇశ్రాయేలీయులు వారినివారు ఒకవేళ సమర్పించుకొంటె, ఆయన సంతోషించగలడు. కేవలం అప్పుడు వారు శిక్షను తప్పించుకొందురు. ముగింపు ఒక గొప్ప వాస్తవము చేత హామీ ఇవ్వబడుతుంది: ఈ ఆజ్ఞలు ఇచ్చిన దేవుడు, **నేను యెహోవాను**! అని చెప్పాడు. ఆయన యెహోవా అగుట వలన, ఆయనను వ్యతిరేకించుట లేక అలక్ష్యం చేయుట అవివేకము.

## 19వ అధ్యాయములో ఆజ్ఞల యొక్క లక్షణాలు

19వ అధ్యాయములో ఆజ్ఞల యొక్క అనేక లక్షణాలు చెప్పుకొనదగినవిగా కనుగొనబడినవి:

1. వారు శక్తిహీనులకు మరియు హక్కుగల - పేద, పరదేశి, వికలాంగులు, పెద్దల కొరకు గొప్ప ఆదరణ చూపారు (25:35-55 చూడుము).
2. వారు వాస్తవంగా జీవితం యొక్క ప్రతి విషయమునకు ప్రభావితం చేశారు: వ్యవసాయం, కొనుగోలు మరియు విక్రయం, వ్యాపార సంబంధాలు, కుటుంబ సంబంధాలు, న్యాయ వ్యవస్థ, విలువలు మరియు ఆరాధన.
3. వారు ఆలోచనలను అలాగే క్రియలను పరిపాలించారు.
4. ఇదే విధమైన పరిస్థితులలో ఇశ్రాయేలీయులు ఏమిచేయాలో ప్రదర్శించారు.[19]
5. కేవలం యెహోవాను ఆరాధించుచు సేవించ వలసిన అవసరతను, అలాగే ఒకరి యొక్క పొరుగువారిని ప్రేమించవలసిన అవసరతను కూడ వారు ఉద్ఘాటించారు.
6. దేవుడు పూర్వము ఇశ్రాయేలు కొరకు చేసినది (ఐగుప్తు నుండి విడుదల) మరియు విధేయత శ్రేయస్సుకు నడిపించుననే వాస్తవము కలిపి, దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుట కొరకు అనేక కారణాలు వారు అందించారు.

పునరావృతముగా ప్రకటించబడిన ప్రాథమిక కారణం ఏదనగా యెహోవాయే దేవుడు. ఇశ్రాయేలు ఏమి చేయాలో ఏకపక్షంగా ప్రకటించుటకు ఆయనకు అధికారమున్నది; మరియు ఆయన ఇచ్చిన ఆజ్ఞలను తప్పకుండా ఆయన అమలు చేస్తాడు!

## ఇతరులను ప్రేమించుట (అధ్యా. 19)

ముఖ్యమైన ఆజ్ఞ ఏదనగా "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనునుదియే" (మత్తయి 22:37). రెండవ ముఖ్యమైన ఆజ్ఞ ఏదనగా "నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను" (మత్తయి 22:39). ఈ ఆజ్ఞ మత్తయి, మార్కు, లూకాలో కనబడుతుంది[20] - కాని ఇది మొదట లేవీయకాండములో, పాత నిబంధనలో ఇవ్వబడినది.

బలిఅర్పణ సంప్రదాయాలు, మతపరమైన పండుగలు, ప్రతిష్ఠిత వేడుకల గూర్చిన ఒక పుస్తకములో, ఇశ్రాయేలీయులు వారివలె వారి పొరుగువారిని ప్రేమించాలి అనే ఉత్కృష్టమైన సత్యమును కనుగొనుట ఆశ్చర్యము. అయినప్పటికీ, ఈ సందర్భములో దేవుని యొక్క ఆజ్ఞ ఏదనగా "కీడుకు ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజలమీద కోపముంచు కొనక నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను; నేను యెహోవాను" (19:18).

దేవుని యొక్క పరిశుద్ధ దేశముగా ఇశ్రాయేలు ప్రేమించుచు ఉండాలి. వారు - రక్తము చేత శుద్ధీకరించబడిన మరియు అపవిత్రత నుండి విమోచింపబడిన - క్రమముగా ఆరాధించి బలులు అర్పించిన ఒక పరిశుద్ధ జనాంగము. వారు ప్రేమ చేత రూపొందించబడిన ఒక ప్రజలు కూడ, ఈ పాఠములో, ఇతరులకు వారి ప్రేమను చూపించుటకు ఇశ్రాయేలీయులు ఏమి చేయాలని దేవుడు కోరాడో మనము కనుగొంటాము.

## దేవుని యొక్క ఆజ్ఞలకు లోబడుట

19వ అధ్యాయము ఈ మాటలతో ఆరంభమగును: "మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను" (19:2). దాదాపు సగము వరకు, ఆ అధ్యాయము, "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను; నేను యెహోవాను" అని చెప్పుచున్నది (19:18). ఇది "కాగా మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను; నేను యెహోవాను" (19:37) అనే దానితో ముగుస్తుంది. పరిశుద్ధముగా ఉండుటకు, ఒకరు తన పొరుగువానిని ప్రేమించాలి; అతని పొరుగువానిని ప్రేమించుటకు, అతడు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించాలి.

ఏమి ఆజ్ఞలు? ఈ అధ్యాయము పది ఆజ్ఞలలో చాలా వరకు పునరావృతం చేయుచు మరియు ప్రత్యేకంగా చెప్పబడని వాటిని సూచించవచ్చు.

పది ఆజ్ఞలలో ఇశ్రాయేలీయులకు అవసరమైనది మొదటిది యెహోవా తప్ప వేరొక

దేవుడు ఉండకూడదు, రెండవది విగ్రహములను చేయుట పూజించుట వారికి నిషేధము (నిర్గమ. 20:3, 4). లేవీయకాండము 19:4 చెప్పుచున్నది, "మీరు వ్యర్థమైన దేవతలతట్టు తిరుగకూడదు. మీరు పోతవిగ్రహములను చేసికొనకూడదు. నేను మీ దేవుడనైన యెహోవాను."[21] మూడవ ఆజ్ఞ యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు (నిర్గమ. 20:7); లేవీయకాండము 19:12 చెప్పుచున్నది, "నా నామమునుబట్టి అబద్ధప్రమాణము చేయకూడదు; నీ దేవుని నామమును అపవిత్రపరచ కూడదు; నేను యెహోవాను." నాలుగవ ఆజ్ఞ దేవుని ప్రజలు విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించాలి (నిర్గమ. 20:9-11), మరియు లేవీయకాండము 19 ఇశ్రాయేలీయులు దేవుని యొక్క విశ్రాంతిదినములు ఆచరించాలని రెండుసార్లు జ్ఞాపకం చేయబడినది (19:3, 30).

ఐదవ ఆజ్ఞ "నీ తల్లిని నీ తండ్రిని సన్మానింపుము" (నిర్గమ. 20:12). లేవీయకాండము 19:3 చెప్పుచున్నది, "మీలో ప్రతివాడు తన తల్లికి తండ్రికి భయపడవలెను." ఆరవ ఆజ్ఞ "నరహత్య చేయకూడదు" (నిర్గమ. 20:13). లేవీయకాండము 19 ప్రత్యేకముగా హత్యను నిషేధించలేదు గాని, అది చెప్పినది, "నీ సహోదరునికి ప్రాణహాని చేయకూడదు" (19:16) - మరియు అది హత్యకు వ్యతిరేకంగా ఒక ఆజ్ఞ వలె అనిపిస్తుంది.

ఏడవ ఆజ్ఞ వ్యభిచారము చేయుటను నిషేధిస్తుంది (నిర్గమ. 20:14). మరల, లేవీయకాండము 19లో వ్యభిచారమునకు వ్యతిరేకముగా ప్రత్యేకమైన ఆజ్ఞ లేదు, గాని దేవుడు ఇశ్రాయేలీయుల యొక్క లైంగిక ప్రవర్తన గూర్చి ఆలోచించుచున్నాడని అధ్యాయము చూపించుచున్నది, ఎందుకంటె ఒక తండ్రి తన కుమార్తె వేశ్యయగుటకు నిషేధించడాన్ని కలిగియున్నది (19:29) మరియు ఒక దాసియైన స్త్రీతో లైంగిక కలయిక కలిగిన ఒక పురుషునికి పడవలసిన శిక్షతో వ్యవహరిస్తుంది (19:20-22).

ఎనిమిదవ ఆజ్ఞ "దొంగిలకూడదు" (నిర్గమ. 20:15), తొమ్మిదవది "నీ పొరుగువానిమీద అబద్ధ సాక్ష్యము పలుకకూడదు" (నిర్గమ. 20:16). లేవీయకాండము 19:11 అది చెప్పుచున్నప్పుడు రెండు ఆజ్ఞలను కలిగియుంటుంది, "మీరు దొంగిలకూడదు, బొంకకూడదు, ఒకనితో ఒకడు అబద్ధమాడకూడదు." పదియవ ఆజ్ఞ "నీ పొరుగువానిదేదియు ఆశించకూడదు" (నిర్గమ. 20:17). లేవీయకాండము 19లో ఆశించుట నిషేధం గూర్చి ఏ వచనము లేదు, అయినప్పటికీ అందరిపట్ల న్యాయము దాతృత్వము ఉండాలని అధ్యాయము కోరుతుంది (19:9, 10, 35, 36 చూడుము).

ఒక పొరుగువానిని ఒకనివలె ప్రేమించుట దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటచేత, మరిముఖ్యంగా పది ఆజ్ఞలలో కనబడినవాటితో ఆరంభమవుతాయి. విశ్రాంతి దినము ఆజ్ఞ మినహాయించి, ఇవి అన్నియు క్రొత్త నిబంధనలో కూడ కనబడతాయి. ప్రేమ యొక్క నియమము పది ఆజ్ఞలలో ఆఖరి ఆరింటిలో స్పష్టము, అది ఇతర మానవులతో మన సంబంధమును వ్యవహరిస్తుంది. ఒకవేళ మనవలె ఇతరులను మనము ప్రేమిస్తే, వారిని మనము హత్యచేయము, వారి భర్తలు లేక భార్యలతో వ్యభిచారం చేయము, వారి నుండి దొంగిలము, లేక వారికి చెందినదానిని ఆశించము.

కేవలం యెహోవాను ఆరాధించడం అనే ఆలోచన కొద్దిగా స్పష్టము, విగ్రహాలను చేయుట లేక పూజించుట, దేవుని నామమును వ్యర్థముగా ఉచ్చరించకపోవుట కూడ మన పొరుగువారిపట్ల ప్రేమను చూపించుటయే. మొదటి రెండవ ముఖ్యమైన ఆజ్ఞలు దగ్గరగా జతచేయబడినవి; యెహోవాను అనుసరించువారు ఇతర మానవులను సరియైన విధానంలో ఎంచుదురు (1 యోహాను 4:21 చూడుము).

## ఒక ప్రత్యేకమైన గుర్తింపును కలిగియుండుట

ఇశ్రాయేలీయులు ఇతరుల కొరకు వారి ప్రేమను ప్రదర్శించుటకు వారి ప్రత్యేక గుర్తింపును నిర్వర్తించుటకు దేవుని యొక్క ఆజ్ఞలను పాటిస్తారు.[22] వారు ఒక ప్రత్యేక ప్రజలుగా ఉండుటకు "పరిశుద్ధత" అవసరము. వారి విశిష్టత ఇతరులను దీవించేలా (ఆది. 12:2 చూడుము) లోకమునకు ఒక వెలుగుగా ఉండుటకు (యెషయా 42:6; 49:6 చూడుము) అవకాశమిచ్చినది.

అయినా, యెహోవాను ఆరాధించుట ఇతరులను బాధించకుండ ఉండుట ఇశ్రాయేలీయులను వాటినుండి వారిని వేరుపరచి యుండవచ్చు. దానికితోడు, ఈ అధ్యాయములో అనేక వింతైన అవసరతలు కనుగొనబడ్డాయి; కలయికలు, రక్తము తినుట, పురుషుల యొక్క తలవెంట్రుకలు, గడ్డము, పచ్చబొట్లు, వాగ్దాన దేశములో పంటను కోయడము వాటిని గూర్చి. ఈ ఆజ్ఞలు ఇతర ఉద్దేశాలకు పనిచేయగా, ఇశ్రాయేలీయుడు ఎవరో ఎవరు కాదో స్పష్టము చేయుటకు మార్గాలుగా కూడ అవి చూడబడతాయి.

మొదట, ఇశ్రాయేలీయులు వివిధ విషయాలను కలపడం నివారించాలి (19:19). బహుశా దేవుడు దానికది లేక కలవకపోవడం, ఆ దేశము సంబంధములోనికి వచ్చు ఇతర ప్రజలతో ఇశ్రాయేలు కలవకపోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించుచుండవచ్చు.

రెండవది, వారు కనానులోనికి ప్రవేశించునప్పుడు వారు నాటిన చెట్ల పంటను కోయడం గూర్చి వారికి ఇవ్వబడిన సూచనల చేత వేరుచేయబడ్డారు (19:23-25). చెట్లు ఫలమునిచ్చు మొదటి మూడుసంవత్సరముల వరకు, ప్రజలు ఆ పంటను కోయకూడదు. నాలుగవ సంవత్సరము, యెహోవాకు వారు పంటను అర్పించాలి. ఐదవ మరియు దాని తరువాత సంవత్సరములలో, వారికొరకు వారు ఆ పంటను తినవచ్చు. ఈ ఆజ్ఞ మంచి వ్యవసాయ ఆచరణను ప్రదర్శిస్తుంది. అది ఇశ్రాయేలును చుట్టుప్రక్కల దేశముల నుండి వేరుపరచినది ఎందుకంటె ఇశ్రాయేలీయులు చేసిన విధానంలో వారిలో ఎవ్వరు నాలుగవ-సంవత్సర పంటను యెహోవాకు అర్పించలేదు. ఈ ఆజ్ఞలు ఇశ్రాయేలు యొక్క సమాజములో యెహోవా యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శించాయి.[23]

మూడవది, లేవీయకాండము 19లో, అలాగే ఇతర స్థలాలలో వలె, ఇశ్రాయేలీయులు "రక్తముతో దేనిని తినకూడదు" (19:26). ఈ ఆజ్ఞను పాటించుట ఇశ్రాయేలుతో కొన్ని ఆరోగ్య లాభాలను అందించియుండవచ్చు; లేక, అది "శకునములు" "మంత్రములు"తో జతచేయబడినందు వలన కావచ్చు, అది బహుశా

మతపరమైన సూచనలు కలిగియుండవచ్చు. బహుశా కనానీయులు వారి దేవుళ్ళకు అర్పించిన జంతువుల రక్తము త్రాగియుండవచ్చు. అయితే, ఈ ఆజ్ఞ - మోషే ధర్మశాస్త్రములో కనుగొనబడిన ఇతర ఆహార పరిమితులతో కలిపి - ఇశ్రాయేలును ఇతరులు అందరి నుండి ఒక వ్యత్యాసమైన ప్రజలుగా చేయుటకు సహాయపడినది. వారి చరిత్రయంతటి యందు, ఇశ్రాయేలీయులు ప్రత్యేకము (మరియు వింతగా గుర్తించబడ్డారు) ఎందుకంటె వారు పాటించు ఆహార నియమాలను బట్టి - ఉదాహరణకు, వారు రక్తము తినుటకు తిరస్కరించుట వలన.

నాలుగవది, దేవుని యొక్క ప్రజలు వారి దేహములను చీరుకొనుటకు లేక ముద్రించుటకు నిషేధింపబడ్డారు (19:27, 28). ఇది విగ్రహారాధికుల మతాచారాలకు సంబంధించియున్నట్లు కనబడుతుంది. (వాక్యము "చచ్చిన వారికొరకు . . . చీరుకొనుట" అని సూచిస్తుంది.) ఒకరి యొక్క గడ్డము లేక తలపెండ్రుకల గూర్చి అవసరం కూడ బహుశా ఏదో అన్య ఆచారమునకు సంబంధించియుండవచ్చు.

ఒకవేళ ఇశ్రాయేలీయులు దేవుని చేత వారికివ్వబడిన "శాసనాలను" "కట్టడలను" పాటిస్తే (19:37), వారు ఒక విభిన్నమైన ప్రజలుగా, ఇతరులందరి నుండి వేరుగా, ఒక పరిశుద్ధ జనాంగముగా ఉండగలరు. వారి సహవాసములో లేనివారిపట్ల కూడ, ఇతరులను ప్రేమించుటలో వారి బాధ్యత నెరవేర్చుటకు ఈ విభిన్నత ఎలా వారికి సహాయపడినది?

ఆ ప్రశ్న అతిముఖ్యముగా ఈ రోజునకు సంబంధించినది. క్రైస్తవులు, పురాతన ఇశ్రాయేలీయులవలె, ఇతరుల నుండి వేరుపరచబడి ప్రత్యేకముగా ఉండాలని సవాలు చేయబడ్డారు. సంఘములో కొందరు అలా ఆలోచించునట్లు కనబడుదురు, యెహోవాకు ఇతరులను గెలుచుకునుటకు, లోకము యొక్క కార్యాలలో వారితో కలిసి పాలుపంచుకొనుట చేత మనము వారివలె మరింతగా ఉంటాము. మనము వారి పాప కార్యాలలో పాలుపంచుకొనలేము. మనము ఉప్పును వెలుగునై యుండాలి (మత్తయి 5:13-16); అవి ప్రభావితం చేయు వాటినుండి ఉప్పు వెలుగు వ్యత్యాసము.

సత్యముగా, మన విభిన్నత నిర్వర్తిస్తూ (తద్వారా వారిని మంచిగా ఉండుటకు ప్రభావితం చేయగలము) ఇతరులకు గొప్ప ప్రేమను వారి స్థాయికి మనలను మనము తగ్గించుకొనకుండా (వారి చెడ్డ కార్యాలలో పాల్గొనకుండా) చూపిస్తాము. అందువలన, పాత ఇశ్రాయేలు వలె, ఈరోజు క్రైస్తవులు విభిన్నముగా వేరుగా ఉండాలి. ఎలా? వివిధ రకాల ఆహారము తినకుండా లేక వివిధ వస్త్రాలను ధరించుట చేత. అయితే, మనము లోకమునకు వేరుగా ఉండాలి దానిలో లోకమునకు మనము లోకమునకు చెందియుండకూడదు (రోమా. 12:1, 2). మనము మనలను "ఇహలోకమాలిన్యము అంటకుండా" కాపాడుకొనాలి (యాకోబు 1:27) మరియు లోకము యొక్క పాప విషయాలను ప్రేమించకూడదు (1 యోహాను 2:15, 16). మన ప్రత్యేకత మన విశ్వాసములో, మన ఆత్మీయతలో, మన పవిత్రతలో స్పష్టముగా ఉండాలి. ఒకవేళ మనము ఇతరులను ప్రేమిస్తే, దేవునిని ప్రేమించి విధేయత చూపు ఒకరు సమృద్ధియైన జీవితము ఆనందించగలరు సేదానికి విభిన్న గుర్తింపు మరియు మంచి ఉదాహరణగా ఉంటూ మనము నిర్వర్తించాలి (యోహాను 10:10 చూడుము).

# అన్ని రకాల ప్రజలకు మంచి చేయుట

ఈ అధ్యాయము ఇశ్రాయేలీయులు అనేక రకాలైన విస్తృత విభాగాలలో ప్రజలకు మంచి చేయాలని కూడ చెప్పినది. మనము కూడ, మన పొరుగువారిని ప్రేమించాలి కాబట్టి, మనలను కూడా దేవుడు ఈ క్రైస్తవ మినహాయింపులో అదే విధంగా ప్రవర్తించాలని కోరుచున్నాడని మనము ఊహించగలము.

## మన శత్రువులు

ఇశ్రాయేలీయుడు "సహోదరుని మీద" అతనిని "గద్దించి" నప్పటికీ "హృదయములో పగపట్టకూడదు." ఒక క్రైస్తవుడు ఒక శత్రువును ద్వేషించకూడదు; కాని అతడు అతనికి (అతని మంచి కొరకు) అతడు చేసిన తప్పును గూర్చి చెప్పవచ్చు. ఇది "పాపము మీదికి రాకుండునట్లు" చేయాలి (19:17). గద్దింపు సున్నితముగా, సరియైన పైఖరితో, ప్రతికీడు చేయకుండా లేక కోపముంచుకోకుండ చేయాలి (19:18).

కొంతమంది క్రొత్త నిబంధన ఆలోచనలు, పైఖరులు, కోరికలతో వ్యవహరించగా, పాత నిబంధన కేవలం క్రియలతో వ్యవహరించుననే ఆలోచన కలిగియున్నారు. ఒకరు తన శత్రువును "ద్వేషించడం" కూడ నిషేధించడం చేత ఆ నమ్మికను ఈ వచనాలు స్పష్టముగా ఖండిస్తాయి.

## మన కుటుంబ స్నేహితులు

సమాధాన బలులు అర్పించుట చేత దేవుని యొక్క ప్రజలు వారి కుటుంబాలకు సహోదరులకు మంచి చేయాలని ఆజ్ఞాపించబడ్డారు. లేవీయకాండము 19:5-8 అలాంటి బలులను గూర్చి సూచనలు ఇస్తుంది. ఈ సందర్భములో ఈ సూచనలు మరియొక కారణము కొరకు కలిపియుండబడగా, అవి మనకు ఒకరి యొక్క కుటుంబము సహోదరుల బాధ్యతను జ్ఞప్తికి తెచ్చియుండవచ్చు (ఇశ్రాయేలీయులకు జ్ఞప్తికి తెచ్చి యుండవచ్చు). ఒకరు ఓలక సమాధాన బలి ఇచ్చినప్పుడు, అతడు తన కుటుంబము కొరకు స్నేహితుల కొరకు కలిసి తినుటకు, ఒక రకమైన సహవాస భోజనములో అర్పింపబడిన జంతువు యొక్క భాగమును పంచుకొనుటకు, ఒక అవకాశము అందించుచున్నాడు. క్రైస్తవులుగా, మనకు దగ్గరగు వారితో మనము మన ఆశీర్వాదాలను పంచుకోవాలి.

## మన తల్లితండ్రులు

19:3లో ఇశ్రాయేలీయులకు చెప్పబడినది, "మీలో ప్రతివాడు తన తల్లికి తండ్రికి భయపడవలెను." ఈ వాక్య భాగము పది ఆజ్ఞలలో ఐదవ దానిని పునరావృతం చేస్తుంది. ఇది పిల్లలు వారి తల్లితండ్రులను "భయపడాలి" లేక గౌరవించాలి. ఈరోజు, యవ్వన పిల్లలు వారు తల్లితండ్రులకు లోబడమని ఆజ్ఞాపించబడినారు (ఎఫెసీ. 6:1). వారు ముసలి వారగునప్పుడు, దేవుడు వారి ముసలి తల్లిదండ్రులను పరిరక్షించాలని

పిల్లలను కోరాడు. జీవితం యొక్క ప్రతి దశలో, పిల్లలు వారి తల్లిదండ్రులకు గౌరవం చూపి ఘనతను ఇవ్వాలి.

### తలనెరసినవారు

ఇశ్రాయేలీయులు కేవలం వారి స్వంత నెరసిన తల్లితండ్రులను మాత్రమే కాదుగాని, తలనెరసిన వారినందరిని గౌరవించాలి (19:32). ఆ సూచనలు ఈరోజుకు మరింత అవసరము. ఈ వచనము దేవుని కొరకు భయముతో తలనెరసిన వారి గౌరవము కొరకు జతచేస్తుంది. పెద్దవారిని గౌరవించుటకు తిరస్కరించువారు దేవునిని కూడ గౌరవించరని ఇది సూచించవచ్చు.

### ఉద్యోగులు

ఇశ్రాయేలులోని ఉద్యోగస్తులు వారు పెట్టుకొనినటువంటి పనివారిని మోసం చేయకూడదు (19:13). ఆ సంస్కృతిలో, ప్రజలను ప్రతిదినము కూలికి తీసుకొనేవారు ఏరోజు కూలి ఆరోజు ఇచ్చేవారు. మరుసటి దినమువరకు కూడా కూలికి కూలి చెల్లించనియెడల, అతడు తినడానికి లేదా అతని కుటుంబమునకు పెట్టుటకు ఏమియు ఉండేది కాదు. నేటి ప్రపంచంలో, మోసపూరితమైన యాజమానులు తమ కూలీల నుండి లబ్దిపొందుకోవడం సులభం కావచ్చు; కాని తన పొరుగువాడిని ప్రేమించు యజమానుడు తాను ఎలా గౌరవించబడాలని కోరుకుంటాడో అదే విధముగా కూలీలను కూడ గౌరవిస్తాడు. అతడు వేతనములను చెల్లించకుండా తన కార్మికుడిని మోసం చేయడు![24]

### చట్టపరమైన కేసుల్లో పాల్గొన్న ప్రజలు

ఇశ్రాయేలులోని న్యాయవ్యవస్థ - కనీసము పౌర సంబంధమైన విషయములలో - "అనధికార కోర్టు విచారణలుగా" మనము పిలచే వాటిని కలిగియున్నాయి. ఒకరిని మరొకరిపై ఎటువంటి ఫిర్యాదు ఉన్నను సరే అతడు తన ఫిర్యాదును ప్రజలకు పెద్దలుగా ఉన్నటువంటి వ్యక్తుల యొద్దకు తీసుకొనిరావలెను, మరియు వాదికి మరియు ప్రతివాదికి మధ్య న్యాయమూర్తి వ్యవహరిస్తారు. అందువలన, ఈ పౌర సంబంధమైన విషయాల్లో/కేసుల్లో ఏ ఇశ్రాయేలీయుడైన న్యాయమూర్తిగా వ్యవహరించవచ్చును.

తన్నువలె తన పొరుగువానిని ప్రేమించిన న్యాయమూర్తి ఇరువైపులా "నిజాయితీ"గా తీర్పును చెప్పాలి, అనగా పక్షపాతము లేకుండా (19:15). అతడు "గొప్పవారిని అనుకూలంగా" చెప్పకూడదు. లంచమును అంగీకరించుట అనేది ఒక గొప్ప శోధనగా ఉంటుంది. అయితే, తీర్పరియైనవాడు "బీదవానికి పక్షపాతిగా" ఉండకూడదు. ఈనాడు కొన్ని న్యాయసంఘాలు "గొప్పవారికి అనుకూలంగా" వ్యవహరిస్తున్నారు, మరికొందరు "బీదవారియెడల పక్షపాతమును" చూపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో, పేదవారు గతములో వారి బృందమునకు జరిగిన అన్యాయమును బట్టి క్రూరమైన నేరాలకు పాల్పడతారు. లేవీయకాండము రెండు తీవ్రతలను

నిషేధిస్తుంది. చట్టపరమైన సందర్భములో తీర్పును జరిగించుచున్నప్పుడు, తన పొరుగువాడిని ప్రేమించువాడు నిజాయితీగా మరియు పక్షపాతము లేనివాడిగ, ఏ వ్యక్తి యొక్క సాంఘీక లేదా ఆర్థిక పరిస్థితిని ఆధారము చేసుకొనకుండా వ్యవహరిస్తాడు.

## వికలాంగులు

లేవీయకాండము 19 - అదే విధముగా పాత నిబంధన గ్రంథములోని ఇతర వాక్యభాగముల - శ్రద్ధ తీసుకొనుటకు ఎవరు లేని వారి యెడల కనికరము కలిగియుండాలను అవసరతను ఇశ్రాయేలీయులకు ఒత్తి చెప్తుంది. ఈ అధ్యాయములోని నిస్సహాయులైనవారిలో ఒక వర్గము ఏదనగా వికలాంగులు. వచనము 14లోని నిశితమైన ఆజ్ఞ వికలాంగులను ఎగతాళి చేయడం లేదా తక్కువచేసి మాట్లాడడమును నిషేధిస్తుంది. చెవిటివాడితో కోపముగా మాట్లాడడం లేదా గ్రుడ్డివాడి మార్గములో ఆడ్డుబండను వేయడం అనేది వికలాంగులైన వారిని కించపరచడం ఎగతాళిచేయడమును సూచిస్తుంది. అలాంటి అగౌరవప్రదమైన కార్యములు అతనిని అగౌరపరుస్తాయి, వ్యక్తిగా ఉన్నటువంటి అతని విలువను తగ్గిస్తాయి. గనుక, అలాంటి కార్యములలో పాలుపొందడం తప్పు, మరియు నేడు కూడా అవి తప్పే! “నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుట” అనగా ప్రతియొక్కరికి ప్రేమను మరియు గౌరవమును చూపించుమని అర్థము. క్రైస్తవులంగా, వికలాంగుల యొక్క వ్యక్తిత్వమును మనము ఆమోదించాలి; వారిని కించపరచడం కంటే వారిని మనం బలపరచాలి.

## బీదలు

లేవీయకాండము 19:9, 10 “బీదలకు” ఇశ్రాయేలీయులు ఏమి చేయాలో మాట్లాడుతుంది. “బీదలు” అనగా ఎవరెవరో వాక్యభాగములో స్పష్టముగా చెప్పబడలేదు; కాని ధర్మశాస్త్రములో ఉన్నటువంటి ఇతర కట్టడలలో అనాథల మరియు విధవరాండ్ర యెడల శ్రద్ధ వహించాలని వారిని పట్టించుకోడానికి ఎవరు లేరని చెప్పబడింది. ఇక్కడ “బీదలు” అనువారిలో ఖచ్చితముగా అనాథలు మరియు విధవరాండ్రు ఉన్నారుగాని వారు మాత్రమే పరిమితిగా లేరు. తన్నువలె తన పొరుగువారిని ప్రేమించుట అనగా, ఇశ్రాయేలీయులు బీదల యెడల కనికరము కలిగియుండాలి. క్రొత్త నిబంధన గ్రంథము కూడా మనమీద అదే బాధ్యతను ఉంచుతుంది. పౌలు మరియు అతని సహచరులు “బీదలను జ్ఞాపకం చేసుకోవాలని” చెప్పబడింది (గలతీ. 2:10), మరియు “దిక్కులేని పిల్లను విధవరాండ్రను” పరామర్శించుట అనేది “పవిత్రమైన మరియు నిష్కళంకమైన భక్తి” అని యాకోబు చెప్పాడు (యాకోబు 1:27).

బీదల అవసరములను తీర్చు పద్ధతిని ఈ ఆజ్ఞ నియమించింది. భూస్వాములు తమ పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు కోతలో రాలిన పరిగెను యేరుకొనకూడదు, ద్రాక్షతోటలలో మరియు తోటలలో పడిన పండ్లను యేరుకొనకూడదు. బీదలకు వాటన్నిటిని వదలివేయవలెను. బీదలకు ఈ పంటను విడిచిపెట్టుట అనగా రైతు ద్వారా గణనీయమైన త్యాగం అవసరం. అయితే, ఈ పద్ధతి

యొక్క ప్రయోజనమును బీదలు పొందుకొనుటకు, వారు పొలములలోనికి వెళ్లి పని చేయాలి. వారు ఊరకే ఇంటివద్ద కూర్చుని ఎవరో అందజేస్తారని ఆశించకూడదు. ఇతరుల దాతృత్వమును వారు పొందుకోడానికి వారు కూడా కష్టపడాలి, కాని తన్నువలె తన పొరుగువారిని ప్రేమించినవారు బీదల అవసరతలను తీర్చడానికి తమవంతు పనిని వారు చేయాలి.

## పరదేశులు

ఇశ్రాయేలీయులు తమ ప్రేమను చూపించవలసిన మరొక సమూహము ఏదనగా "పరదేశి[శులు]" - ఇశ్రాయేలీయుల మధ్యన నివసిస్తూ ఇశ్రాయేలీయులు కానివారిని (అన్యులు) సూచించు పదము. బీదలకు మరియు పరదేశులకు పొలములో రాలిపోయిన వాటిని విడిచిపెట్టాలని దేవుడు చెప్పాడు (19:10). ఆ ఆజ్ఞ వెనుక ఉన్నటువంటి ఆలోచన ఏదనగా ఇశ్రాయేలీయుల మధ్య నివసించుచున్నటువంటి పరదేశులు భూమి లేనివారని మరియు తమనుతాము పోషించుకొను అవకాశం లేదని సూచిస్తుంది. గనుక, వారు బీదలుగా ఉంటారు మరియు తమ పొలములోని రాలిన పంటను విడచిపెట్టిన రైతుల దాతృత్వము మీద ఆధారపడతారు.

అదనముగా, తోటి ఇశ్రాయేలీయుడను చూచినట్లుగానే ఈ ఇశ్రాయేలీయులు కానివారి కూడా చూడాలని దేవుడు తాను ఎన్నుకొనిన రాజ్యమునకు ఆజ్ఞాపించెను: తమ సొంత ప్రజలను ప్రేమించినట్లు వారిని ప్రేమించుట. ఇశ్రాయేలీయులు వారిని ప్రేమించుటకు గల ఒక కారణం ఇవ్వబడింది అదేదనగా ఒకానొక సమయములో వారు ఐగుప్తులో ఉన్నప్పుడు "పరదేశులుగా" లేదా "విదేశీయులు"గా ఉన్నారు. ఇశ్రాయేలీయులకు ఉన్నటువంటి అనుభవము తమ మధ్య నివసించుచున్న పరదేశుల యెడల మరియు విదేశీయుల యెడల వారికి మరింత అవగాహనను కల్పించింది. అన్యజనుల యెడల యూదుల యొక్క దిగజారిన వైఖరి అనేది దేవుని ధర్మశాస్త్రము నుండి వచ్చినది కాదు. జాతీయతతో మరియు రంగుతో సంబంధం లేకుండా ప్రజలందరిని మనము ప్రేమించాలని దేవుడు కోరుచున్నాడు.

## వ్యాపారములోని ప్రజలు

చివరిగా, లేవీయకాండము 19 ఇశ్రాయేలీయుల యొక్క వ్యాపార సంబంధములను గూర్చి మాట్లాడుతుంది. వచనములు 35 మరియు 36లో ఉన్నటువంటి కట్టడలు, వ్యాపారస్తులు ప్రజల యెడల నిజాయితీగా మెలగాలని చెప్తుంది. ఇతరులను ప్రేమించడమంటే తమ వ్యాపార లావాదేవీలలో నిజాయితీగా ఉండడం - వారు కొనుగోలు చేస్తున్నప్పుడు మరియు అమ్ముచున్నప్పుడు.

ఇశ్రాయేలీయులు తమ వ్యాపారములన్నిటిలో న్యాయమైన త్రాసులను మరియు న్యాయమైన గుండ్లును ఉపయోగించాలి. ఖాతాదారునిమోసం చేయడం మరియు అన్యాయమైన తూకమును వేయడమును ధర్మశాస్త్రము నిషేధిస్తుంది. అలాంటి పనిని చేసినవారెవరైనా శిక్షకు పాత్రులు. ఇశ్రాయేలీయులు వారు కొనుగోలు చేసిన ప్రతిసారి మరియు అమ్మిన ప్రతిసారి కూడా ఇతరులతో చాలా నిజాయితీగా ఉండాలి.

నేడు మనము కూడా మన సాంఘిక జీవితంలో, సంఘు కార్యక్రమములలో, మరియు వ్యాపార సంబంధములలో నిజాయితీగా ఉండాలి (రోమా. 12:17; 2 కొరింథీ. 8:21; 1 పేతురు 2:12). అంతకంటే ఎక్కువగా, మన వ్యాపారములో ఇతరులకు మేలు చేయుటకు మరింత కష్టపడాలి.

"వ్యాపారము చేసే వ్యాపరమేదనగా డబ్బు సంపాదించడం" అని ఒక నానుడిగా చెప్పబడింది. బహుశా ఆ వాక్యములో కొంత నిజము ఉంది: ఒక వ్యక్తి తమ వ్యాపారము ద్వారా కొంత డబ్బును సంపాదించుకొనలేకపోతే, అతడు ఎక్కువ కాలము వ్యాపారములో ఉండలేడని మనము చెప్పవచ్చు. అయితే, లేవీయకాండము 19 స్పష్టముగా బోధించేదేమిటంటే, తన్నువలె తన పొరుగువారిని ప్రేమించే వ్యాపారి యొక్క ఆసక్తి కేవలము డబ్బు సంపాదించుటకొనుటలోనే లేదు.

ఇశ్రాయేలీయుడైన రైతు లేదా వ్యాపారి తనకు వచ్చే రాబడిని పెంచేదాని కంటే తగ్గించే కార్యములను పాటించుమని ఆజ్ఞాపించబడెను. (1) అతడు బీదల కొరకు రాలిన పంటను విడిచిపెట్టవలెను. (2) అతడు తన కూలివాడికి సమయానికి కూలి ఇచ్చేయాలి. (3) అతడి తూము మరియు త్రాసు న్యాయంగా ఉన్నవో లేదో నిర్ధారించుకోవాలి.

సారాంశంలో, ఇతరులను ప్రేమించడమంటే ఇతర ప్రజలను చూచి మంచిగా భావించడం లేదా "నేను నిన్ను ప్రేమించుచున్నానని" చెప్పడం మాత్రమే కాదు. మనవలె మన పొరుగువారిని ప్రేమించడమనగా ప్రజలందరికి మంచి చేయడం: మన శత్రువులకు, మన కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు, మన తల్లిదండ్రులకు, ముసలివారికి, ఉద్యోగస్తులకు, చట్టపరమైన విషయాలకు తీర్పరులుగా మనము పిలిచిన ప్రజలకు, వికలాంగులకు, మన సొంత బృందములో లేనివారికి, బీదలకు, అనుదినము మన వ్యాపారములో మనము చర్చించుచున్న వారికి.

## ముగింపు

"నిన్నువలె నీపొరుగు వారిని ప్రేమించుము" అని ఇశ్రాయేలీయులు ఆజ్ఞాపించబడితిరి (19:18). అది వారి నుండి కోరుకొనేదేమనగా, రాజ్యముగా మరియు వ్యక్తిగతంగా, పది ఆజ్ఞల యెడల విధేయత చూపించడం, రాజ్యముల మధ్య తమ ప్రత్యేకమైన గుర్తింపును కాపాడుకోవడం, మరియు తమ సంబంధములన్నిటిలో వివిధ రకములైనటువంటి ప్రజలకు మేలు చేయడం. మనము మనవలె మన పొరుగువారిని ప్రేమిస్తే, ఇతరులకు హాని చేయకుండా దేవుని ఆజ్ఞలను లోబడతాము, దేవుని ప్రజలుగా మన గుర్తింపును కాపాడుకొనుటకు ప్రయత్నిస్తాము మరియు అన్ని విషయములలోను "అందరియెడలను మేలు చేయుదము" (గలతీ. 6:10).

ఈ విధముగా ఇతరుల యెడల ప్రేమ చూపించవలసిన అవసరమేమి? దేవుని కొరకు! పదే పదే "నేనే దేవుడైన యెహోవాను" అను వాక్యములో వైవిధ్యాలను మనం చూస్తాము. దేవుడు ఈ విధమైన అర్థమును కలిగియుండవచ్చును, "నేను యెహోవాను గనుక దీనిని చేయుడి: ఆజ్ఞాపించు హక్కు నాకు ఉంది, మరియు మీరు అవిధేయులైతే శిక్షించబడతారు." మరింతగా "నేనెవయురినో ఏమైయున్నానో

అందునుబట్టి దీనిని చేయుడి. నేను పరిశుద్ధుడైన దేవుడను. మానవాళి యెడల నేను కనికరముతో ఉంటాను గనుక నేను ప్రేమగలవాడనని వారు కూడ తెలుసుకొంటారు." మనవలె మన పొరుగువారిని మనం ప్రేమించినప్పుడు, ప్రజలు మన ప్రేమను చూసి దేవుని ప్రేమను కొంత చూడగలుగుతారు. ఎంత అద్భుతమైన బాధ్యతను మనం కలిగియున్నాము - దేవుని ప్రేమను మన నుండి ప్రకాశించనిద్దాము!

Coy D. Roper

---

సూచనలు

[1]అధ్యాయము 19 యొక్క నిర్మాణమునకు సంబంధించి, R. K. Harrison ఇలా వ్రాసాడు, "ఈ విభాగము వివిధ రకములైన నైతిక, చట్టపరమైన, ఆచార సంబంధమైన మరియు ఆత్మీయ సూత్రములు అపసవ్యంగా ఉన్నట్లు చెప్పబడినప్పటికీ, వాస్తవానికి ఇది పదహారు వేర్వేరు వాక్యభాగాలుగా ఏర్పాటు చేయబడింది, వాటిలో ప్రతిదీ *నేను మీ దేవుడైన యెహోవాను* అను పదసమూహముతో ముగుస్తుంది. (2-10; 11-18; 19-37) నాలుగు, నాలుగు మరియు ఎ విభజించబడ్డాయి" (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 195). [2]ఈ నియమము పరిగె యేరుకొనుటకు సంబంధమైనదిగా ఎలా పనిచేస్తుందని చెప్పుటకు ఒక ఉదాహరణ కొరకు, రూతు 2 చూడండి. [3]George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible (Philadelphia: Westminster Press, 1981), 119. [4]Coy D. Roper, *Exodus*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2008), 327. [5]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 47. [6]ఈ వచనములో "వ్యతిరేకముగా జరిగించుట" అనేది అక్షరార్థంగా "వ్యతిరేకముగా నిలచుట" అని అర్థము. "నిలచుట"కు హెబ్రీ పదము עָמַד (*అమద్*). [7]Harrison, 198-99. John H. Hayes ఈ సూత్రము, మునుపటి వచనమువలె, చట్టపరమైన పరిస్థితికి సంబంధించినది మరియు "పొరుగువాని మరణ శిక్షను ప్రభావితం చేయు రుజువుపు కలిగియున్నప్పుడు ఇశ్రాయేలీయుడు నిశబ్ధంగా ఉండకూడదని సూచిస్తున్నట్లు చెప్పాడు (వ. 16; 5:1 చూడండి)" (John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays [San Francisco: Harper & Row, 1988], 173). [8]Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 79. [9]"కంటికి కన్ను" అను నియమముపై పూర్తి వివరణ Roper, 354-57లో ఇవ్వబడింది. [10]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 606-7.

[11]ఒక పురుషుడు దాసితో లైంగిక సంబంధం కలిగి ఉండడం వ్యభిచారముగా భావించబడలేదు (మరొక పురుషుని భార్యతో లైంగిక సంబంధం). [12]"నిషేధించబడినది" అని అనువదించబడిన పదమునకు హెబ్రీ పదము (עָרֵל, *అరెల్*) అక్షరార్థంగా "సున్నతిలేనితనం." [13]ప్రాచీన బబులోను చట్ట ప్రకారము, పండ్లతోటను నిర్మించడానికి దాదాపు నాలుగు యేండ్లు పడుతుంది. (*Code of Hammurabi* 60.) [14]ఈ వాక్యభాగముఆకూ సంబంధించి, Warren W. Wiersbe ఇలా వ్రాసారు, "నాల్గవ యేట నాటికి, నాటిన నాటనుండి ఇది మూడవ పంట గనుక ఫలము మరింత పరిపక్వతకు వస్తుంది; ఇది దేవునికి చెందినది. ప్రథమఫలములు ఎప్పటికిని ఆయనవే (సామెతలు 3:9-10)" (Warren W. Wiersbe, *Be Holy* [Wheaton, Ill.: Victor

Books, 1994], 87). [15]Wenham, 271. [16]ఈ వచనము ప్రకారముగా, ఇలా వ్రాసారు, "పరిశుద్ధ అనగా దేవుని సేవకు మానవుని పరిపూర్ణ జీవితమును మరియు పనిని సమర్పించుకొనుట. ఏడు రోజుల్లో ఒక దినమును ఇచ్చుటలో మరియు పంటయంతటిలో పదియవ భాగమును ఇచ్చుటలో, మరియు పంటలోని మొదటి ఫలమును ప్రతిష్ఠించుటలో ఇది సూచించబడుతుంది. ఈ సూత్రము పంటను గూర్చి మాత్రమే మాట్లాడుటలేదుగాని (నిర్గమ. 23:19; లేవీ. 23:10; ద్వితీ. 26:1ff.) జంతువులు (నిర్గమ. 34:19-20; ద్వితీ. 15:19) మరియు పిల్లలలో కూడా (నిర్గమ. 13:2; సంఖ్యా. 8:16ff.). ప్రతిదానిలో మొదటిది దేవునికి ప్రతిష్ఠించుటవలన, పాతనిబంధన వ్యక్తులు బాహాటంగా తమకున్నవన్నియు దేవుని నుండి వచ్చినవే వ్యక్తపరచేవారు మరియు ఆయన ఆశీర్వాదములను బట్టి ఆయనకు కృతజ్ఞతలు తెలిపేవారు (1 దిన. 29:14)" (Ibid.). [17]"మృతులకు" అను మాట మృతుల సహాయమును కోరుట లేదా మృతులైన మార్గదర్శకులకు స్పందించుటను సంబంధించు అన్యాచారములను సూచిస్తుంది. [18]Harrison చెప్పారు, "ఆలయములలో జుట్టును లేదా గడ్డమును గుండ్రముగా కత్తిరించుకొనుట . . . , లేదా చర్మముపై గీరుకోనుట, అనేవి అన్యమత విచారణ పద్ధతులలో భాగంగా ఏర్పడడం వంటివి [ఇశ్రాయేలీయులు] చేయకూడదు. చర్మమును చీరుకోవడం అనగా అన్యమత దేవతల చిత్రములలో కొన్ని చిహ్నాలుగా ఉండడం, వ్యక్తిలో దేవుని స్వరూపమును అగౌరవించడం నిషేధించబడినవి ఎందుకనగా అవి దేవుని పరిశుద్ధను కలిగిలేవు (*cf.* ద్వితీ. 14:1-2)" (Harrison, 201). [19]ఉదాహరణకు, 19:9, 10లోని నియమాలు (పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు; నీ కోతలో పరిగెను ఏరుకొనకూడదు) ఒకడు బీదలను మరియు పరదేశుల యెడల ఎలా శ్రద్ధ కలిగియుండాలో సూచిస్తుంది. (Knight, 119.) [20]ఈ ఆజ్ఞ మత్తయి 19:19; 22:39; మార్కు 12:31, 33; లూకా 10:27; రోమా. 13:9; గలతీ. 5:14; యాకోబు. 2:8లో చెప్పబడింది.

[21]లేవీయకాండము 19లో నిషేధించబడిన సూత్రాలు మొదటి మరియు రెండవ ఆజ్ఞలతో అనుసంధానం కలిగియున్నాయి (19:26, 31 చూడండి). [22]Harrison లేవీయకాండము 19:19-37లోని తన చర్చను ఇలా చెప్తూ ఆరంభించెను, "దైవిక శాసనములో రూపొందించబడిన, వేర్వేరు సూత్రాలను గమనించుట ద్వారా సమాజము యొక్క పరిశుద్ధత మరియు పవిత్రత అనేవి మెరుగుపరచబడతాయి." "దేవుని ప్రత్యేకమైన సొత్తుగా ఉండుటకు యేర్పరచబడిన ప్రజలు ఇతర రాజ్యముల నుండి ప్రత్యేకించబడ్డారని మరియు వారు తమ ధ్యేయమును నెరవేర్చాలంటే అది వారి యొక్క ఆత్మీయ, నైతిక మరియు సాంఘిక విలక్షణతను కాపాడుకోవడమే అని" ఆయన చెప్పారు" (Harrison, 199-200). [23]లేవీయకాండము 19లో ఉన్నటువంటి ఇతర కట్టడ కూడ ఇశ్రాయేలీయులు తమ ప్రత్యేక గుర్తింపును కాపాడుకోవడమే అని చెప్తుంది. ఉదాహరణలలో విశ్రాంతి దినమును కోరుకొనే అవసరతలు మరియు ఆలయము, శకునము సోదెను గూర్చిన నియమములు, సమాధాన బలులను గూర్చిన నియమములు, మరియు తమ కుమార్తెలను వేశ్యలగా చేయకూడదనిన ఇశ్రాయేలీయుల ఆజ్ఞలు ఉన్నాయి. వాస్తవానికి, ఈ అధ్యాయములో ఇవ్వబడిన విషయములన్నియు ఇశ్రాయేలీయులు ఇతర రాజ్యములలో ప్రత్యేకించబడినవారని సూచిస్తుంది. [24]వచనము 13 యొక్క రెండవ భాగము మొదటి భాగమును వివరించుటకు ఉపయోగపడుతుంది. అదేదనగా, కూలివాడిని తన కూలిని ఇవ్వకుండా మోసముచేయడమనునది, వాస్తవంగా పొరుగువాడిని హింసించి మరియు దోచుకోవడమే.